జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 5 సంచిక 274 | హైదరాబాద్, జులై 25 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00




# సర్వే సంస్థలకు కేసీఆర్ డెడ్ లైన్

## 20 రోజుల తర్వాత ముందస్తు పై క్లారిటీ

## ఆగస్టు 15 నాటికి నియోజవర్గ రిపోర్టులు

హైదరాబాద్, జూలై 24,:సర్వే సంస్థలకు సీఎం కేసీఆర్ డెడ్ లైన్ విధించారు. ఆగస్టు 15లోగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల వారీగా రిపోర్టు ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. ఐప్యాక్‌తో పార్టీ జిల్లా అధ్యక్షులు, కొన్ని ప్రైవేటు సర్వే సంస్థలు నియోజకవర్గాల్లో సర్వేలు నిర్వహిస్తుండటంతో మరింత స్పీడ్ పెంచాయి. మండలాలు, మేజర్ గ్రామపంచాయతీల్లో క్షుణ్ణంగా అధ్యయనం చేసి రిపోర్టులను తయారు చేయడంలో నిమగ్నమయ్యాయి. అయితే నివేదికల ఆధారంగా కేసీఆర్ ముందస్తుకు వెళ్తారా? లేకుంటే షెడ్యూల్డు ప్రకారమే ఎన్నికలకు వెళ్తారా అనేది మాత్రం సస్పెన్స్.రాష్ట్రంలో అన్ని పార్టీలు స్పీడ్ పెంచాయి. కేసీఆర్ ముందస్తుకు వెళ్తారనే ప్రచారంతో ప్రతిపక్షాలు ప్రజలబాట పట్టాయి. కానీ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఎన్నికల షెడ్యూల్డు ప్రకారమే అని ప్రకటించారు. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత కేసీఆర్ సర్వే స్పీడ్ చేయాలని ఆయా సంస్థలను ఆదేశించినట్లు సమాచారం. గ్రామస్థాయిలో టీఆర్ఎస్ పార్టీ పరిస్థితిని తెలుసుకునేందుకు పీకేకు చెందిన ఐప్యాక్‌తో ఒప్పందం కుదుర్చుకొని సర్వే నిర్వహిస్తుంది. గ్రామం నుంచి గ్రేటర్ దాకా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటుంది. మరోవక్క ప్రభుత్వం ఇంటిలిజెన్స్ తో సర్వే చేయిస్తూనే ఉంది. అంతేకాదు ఎమ్మెల్యేలు సైతం స్వతహాగా నియోజకవర్గాల్లో సర్వే చేయించుకుంటున్నారు. ఏ గ్రామంలో, ఏ మండలంలో పార్టీకి అనుకూలంగా లేదో ఆ మండలాలపై దృష్టిసారించడంతో పర్యటనలు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఎన్నికలు వచ్చేనాటికి పూర్తి చేసి ప్రజల్లో అసంతృప్తిని పోగొట్టే ప్రయత్నాలు చేపడుతున్నారు.మరో పక్కా జిల్లా అధ్యక్షులు సైతం తమతమ జిల్లాల్లో పార్టీ పరిస్థితి, ప్రతిపక్షాల ఉనికి, బలమైన అభ్యర్థులు, సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు, తదితర అంశాలపై సర్వే చేయిస్తున్నారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు, ప్రజల్లో పార్టీపై ఉన్న అభిప్రాయం, చేయాల్సిన పనులపై క్షుణ్ణంగా సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేల నివేదికలను **(మిగతా 3లో..)**

# ముగిసిన తెలంగాణ విద్వత్సభ సమ్మేళనం..



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ విద్వత్సభ షష్ఠ వార్షిక విద్వత్సమ్మేళనంశని, ఆదివారాల్లో (జూలై 23,24) సిద్ధిపేట జిల్లా వర్గల్‌లోని కంచికామకోటి పీఠపాలిత శ్రీ విద్యాసరస్వతి క్షేత్రంలో వైభవంగా జరిగింది. దాదాపు వందమంది సిద్ధాంతులు, పంచాంగకర్తలు, జ్యోతిష పండితులు పాల్గొన్న ఈ కార్యక్రమం సందర్భంగా వచ్చే ఏడాది పండుగలు జరుగనున్న తేదీలను నిర్ణయించినట్లు తెలంగాణ విద్వత్సభ అధ్యక్షుడు చంద్రశేఖర శర్మ సిద్ధాంతి, కార్యదర్శి దివ్యజ్ఞాన సిద్ధాంతి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, వచ్చే 2023 మార్చి 22న సంవత్సరాది, వసంత నవరాత్రోత్సవారంభం, 22న పరశు రామ జయంతి, 23న అక్షయతృతీయ, మే 14న హనుమాన్ జయంతి, జూన్ 20న జగన్నాధస్వామి రథయాత్ర, జూలై 3న గురుపౌర్ణమి, 9న సికింద్రాబాద్ మహంకాళి జాతర, ఆగస్టు 25న వరలక్ష్మీవ్రతం, 31న రాఖీ పౌర్ణమి, సెప్టెంబర్ 6న కృష్ణాష్టమి, 18న వినాయక చతుర్థి, అక్టోబర్ 15న దేవీ శరన్నవరాత్రారంభం, 22న దుర్గాష్టమి, బతుకమ్మ పండుగ, 23న విజయదశమి (దసరా పండుగ), నవంబర్ 12న దీపావళి పండుగలు ఉంటాయి. అలాగే, జనవరి 15, 2024న సంక్రాంతి, ఫిబ్రవరి 16న రథసప్తమి, మార్చి 8న మహాశివరాత్రి, 25న హోలీ పండుగలు ఉంటాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ 21 తెల్లవారుజామున 5.15 (తెల్లవారితే శనివారం) సార్ధత్రికోటి సహిత గంగానది పుష్కరారంభం ఉంటుంది.

# ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో నీరజ్ చోప్రాకు రజతం




న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: ఒలింపిక్ చాంపియన్, భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా సరికొత్త చరిత్రను లిఖించారు. అమెరికాలో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో సత్తా చాటాడు. ఆదివారం ఉదయం జరిగిన జావెలిన్ త్రో ఫైనల్‌లో రెండో స్థానంలో నిలిచి రజతం సొంతం చేసుకున్నాడు. దీంతో ప్రపంచ అథ్లెటిక్స్‌లో రజతం సాధించిన తొలి భారత ఆటగాడిగా చోప్రా రికార్డు సృష్టించాడు. తొలి ప్రయత్నంలో విఫలమైన 24 ఏండ్ల చోప్రా.. తన నాలుగో ప్రయత్నంలో 88.13 మీటర్ల దూరం బల్లెం విసిరి రెండో స్థానంలో నిలిచాడు.

# కామారెడ్డిలో మంకీపాక్స్ కలకలం..




**కువైట్ నుంచి వచ్చిన వ్యక్తిలో లక్షణాలు..!**

హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: కరోనా తర్వాత ప్రపంచదేశాలను వణికిస్తున్న మరో మహమ్మారి మంకీపాక్స్. ఇప్పటికే 70కిపైగా దేశాల్లో 16వేలకుపైగా కేసులు నమోదయ్యాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. ఇటీవల భారత్‌లోనే వైరస్ వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు నాలుగు కేసులు దేశంలో నమోదయ్యాయి. తాజాగా ఈ మహమ్మారి రాష్ట్రంలోనూ కలకలం సృష్టిస్తున్నది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన ఓ వ్యక్తికి మంకీపాక్స్ లక్షణాలు గుర్తించారు.సదరు వ్యక్తి ఈ నెల 6న కువైట్ నుంచి కామారెడ్డికి వచ్చాడు. ఈ నెల 20న సదరు వ్యక్తికి జ్వరం రాగా.. 23న దద్దుర్లు కనిపించాయి. సదరు వ్యక్తి కామారెడ్డిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లగా.. డాక్టర్లు మంకీపాక్స్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. సదరు వ్యక్తి రక్త నమూనాలను సేకరించి.. **(మిగతా 3లో..)**



## రాష్ట్రపతిగా చివరి ప్రసంగంలో చివరి రిక్వెస్ట్


న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ దెహాత్ జిల్లా పర్వోంఖ్ గ్రామంలో అతి సాధారణ కుటుంబంలో పుట్టిన తాను భారత రాష్ట్రపతి గా ఎన్నిక కావడం దేశ ప్రజాస్వామ్య పటిష్టతను సూచిస్తోందని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చెప్పారు. రాష్ట్రపతిగా తన చివరి ప్రసంగంలో ఆయన అనేక సంఘటనలను గుర్తుచేసుకు న్నారు.రాష్ట్రపతిగా ఎన్నికయ్యాక తన సొంతూరు పర్వోంఖ్‌లో తన గురువులు, పెద్దల పాదాలకు నమస్కరించడం తాను ఎప్పటికీ మరచిపోలేని అనుభూతి అని రామ్‌నాథ్ చెప్పారు. చిన్నారులు, విద్యార్థులు, యువత భారత సంస్కృతీ సంప్రదాయాలను మరచిపోవద్దన్నారు. నూతన విద్యా విధానం భారత వారసత్వ గొప్పతనాన్ని ప్రస్తుత తరాలకు అందిస్తుందన్న నమ్మకం తనకుందన్నారు. యువతరం తమ పుట్టి పెరిగిన ఊరుతోనూ, గురువులు, పెద్దలతో అనుబంధం కలిగి ఉండాలని రాష్ట్రపతి సూచిం చారు. భారత్‌లో నాయకత్వానికి ఢోకాలేదన్నారు. అనేక మంది నాయకులు ప్రతితరంలోనూ దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని రామ్‌నాథ్ అభిప్రాయపడ్డారు. జవాన్లు, పారామిలిటరీ, పోలీసులను కలుసుకున్న సందర్భాలు ప్రేరణాదాయకంగా ఉన్నాయని ఆయన చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ప్రస్తుత తరాల వారు ప్రకృతిని, భూమాతను, గాలిని, నీటిని కాపాడాలని రామ్‌నాథ్ సూచించారు.

## కాంగ్రెస్ నేతలకు స్మృతి ఇరానీ లీగల్ నోటీసు, బేషరతు క్షమాపణకు డిమాండ్



న్యూఢిల్లీ: నిబంధనలకు విరుద్ధంగా తన కుమార్తె జోయిష్ ఇరానీ గోవాలో బార్ నడుపుతున్నారంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఆదివారంనాడు లీగల్ చర్యలకు దిగారు. కాంగ్రెస్ నేతలు పవన ఖెరా, జైరామ్ రమేష్, నెట్ట డిసౌజా, కాంగ్రెస్ పార్టీకి నోటీసులు ఇచ్చారు. బేషరతుగా లిఖిత పూర్వక క్షమాపణలు చెప్పాలని, వారు చేసిన ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆ నోటీసులో ఆమె పేర్కొన్నారు. మీడియాకు లీగల్ నోటీసు ప్రతులను చూపించారు. పద్దెనిమిదేళ్ల జోయిష్ ఇరానీ నిబంధనలకు విరుద్ధంగా గోవాలో బార్ నడుపుతున్నారంటూ కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలను స్మృతి ఇరానీ శనివారంనాడు కూడా ఖండించారు. ఇవి కేవలం దురుద్దేశపూరితంగా చేసిన ఆరోపణలేనని అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ రూ.5,000 కోట్లు లూటీ చేశారని తాను చెప్పడం వల్లే తన కూతుర్ని లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తన కుమార్తె ఫస్టియర్ కాలేజీ విద్యార్థిని అని, ఎలాంటి బార్ నడపడం లేదని తెలిపారు. ఏదైనా తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని కాంగ్రెస్ నేతలకు సవాలు చేశారు. గాంధీ కుటుంబం తరపున తన కుమార్తెను కాంగ్రెస్ నేతలు టార్గెట్ చేసుకుని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీపై అమేథిలో తిరిగి పోటీ చేసి చిత్తుగా ఓడిస్తానని చెప్పారు. బీజేపీ కార్యకర్తగానే కాకుండా, 18 ఏళ్ల కుమార్తెకు తల్లిగా తాను ఈ ప్రతిన చేస్తున్నానని అన్నారు.

## వ్యాపారి ఇంట్లో బాణాసంచా పేలుడు.. ఆరుగురు మృతి



పాట్నా : బిహార్ సరన్ జిల్లాలో ఆదివారం భారీ పేలుడు చోటు చేసుకున్నది. చాప్రాలోని ఓ వ్యాపారి ఇంట్లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు భవనం శిథిలాల కింద మరో పదిమంది వరకు చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు. వ్యాపారి ఇంట్లో బాణాసంచ తయారు చేస్తున్న సమయంలో బాణాసంచ పేలినట్లుగా తెలుస్తున్నది. బాణాసంచా పేలుడు శబ్దాలు దాదాపు గంటకుపైగా వినిపించాయని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు భవనం శిథిలాల చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు సరన్ ఎస్పీ సంతోష్‌కుమార్ తెలిపారు. ఫోరెన్సిక్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌ను సైతం రంగంలోకి దింపారు. ఖైరా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖుదాయి బాగ్‌గ్రామంలో షబ్బీర్ హుస్సేన్ అనే వ్యక్తి ఇంట్లో బాణాసంచా పేలుడు సంభవించిందని ఎస్పీ పేర్కొన్నారు. పేలుడు ధాటికి భవనంలోని ఓ భాగం ఎగిరిపోగా.. మిగతా భాగమంతా అగ్నికీలలకు ఆహుతైంది.


ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004

https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!

జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది. ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు. అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

# రాపల్లి గ్రామ ఉపాధి హామీ నివేదికను ప్రవేశపెట్టిన తనిఖీ బృందం

## పంచాయతీ కార్యదర్శి పై మండిపడిన పిడి విద్యా చందన



బోనకల్, జూలై 23 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని పెద్ద ఎత్తున రాపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం లో అవినీతి అక్రమాలు జరిగినట్లు గ్రామసభలో గ్రామ తనిఖీ బృందం సభ్యులు నివేదికలను ప్రవేశపెట్టారు. మండల స్థాయి ప్రజావేదికలో కూడా సర్పంచ్ తన అవినీతి అక్రమాలు ఎక్కడ వెలుగులోకి వస్తాయనే ఉద్దేశ్యంతో తన అనుచరులను మండల పరిషత్ కార్యాలయానికి రప్పించాడు. విషయం తెలుసుకున్న ప్రత్యర్థి వర్గం వారు కూడా పెద్ద ఎత్తున మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న అధికారులు రాపల్లి నివేదికలు ఘర్షణలు జరిగే వాతావరణ ఉండటంతో చివరన చేపట్టారు. గ్రామ ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించకుండా వేరొక గ్రామం నారాయణపురం గ్రామానికి చెందిన వారితో ఉపాధి హామీ పనులు చేయించినట్లు నివేదికలో గ్రామ తనిఖీ బృందం సభ్యులు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని పిడి విద్యా చందన తీవ్రంగా స్పందించారు. ఉపాధి హామీ మరో గ్రామం కూలీలతో ఎలా చేయించారని పంచాయతీ కార్యదర్శి పై పిడి మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా మరల ఇలాంటి సంఘటన జరిగితే నీపై తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇతర గ్రామాల కూలీలను తీసుకువచ్చి ఉపాధి హామీ పనులు చేపిస్తుంటే పర్యవేక్షణ చేయాల్సిన మీరు ఏం చేస్తున్నారని ఎంపీడీవో గొట్టిపాటి శ్రీదేవిని ప్రశ్నించారు. ఎం రాధాకృష్ణ 14 రోజులు పని చేశారని నివేదికలో ఉండగా, కానీ అతను లిఖితపూర్వకంగా నేను పనిచేయలేదని రాసిచ్చాడని నివేదిక చదివారు. కంపోస్ట్ టాస్కులు మూడు నిర్మించినట్లు బిల్లులు కూడా చెల్లించినట్లు నమోదు చేశారని,కానీ ఒక్క కంపోస్టు కూడా నిర్మించలేదని గ్రామ నివేదిక తనిఖీ బృందం తెలిపింది. 16 వర్కులు పూర్తి చేసినట్లు డాక్యుమెంట్ చేశారని, కానీ ఒక్క పని కూడా చేయలేదని బృందం సభ్యులు స్పష్టం చేశారు. ఫీల్డ్ ఛానల్ ప్రతి ఛానల్ కి 0.10 ఉన్నట్లు రికార్డులో సూచించారు. కానీ ఫీల్డ్ ఛానల్ చేయలేదని తెలిపారు. రెవెన్యూ ప్లాంటేషన్ లో 21 మంది పనిచేయడం జరిగిందని, రాపల్లి గ్రామంలో కూలీలు లేక ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న జానకిపురం నుంచి కూలీలను తీసుకువచ్చి పని చేయించినట్లు నివేదికలో స్పష్టం చేశారు. కానీ రాపల్లి కూలీల కంటే ఎక్కువగా జానకిపురం నుంచి వచ్చిన కూలీలకు అధిక కూలీలు ఇచ్చి పని చేయించినట్లు రికార్డుల ద్వారా స్పష్టమైందని తెలిపారు. నివేదికలో49, 50, 51 అంశాలకు సంబంధించి మండల అధికారులు నివేదికలను బయటకు బహిర్గతం చేయలేదు. ఉద్దేశపూర్వకంగానే ఈ నివేదికలను మండల అధికారులు బహిర్గతం చేయలేదని విమర్శలు ఉన్నాయి. సర్పంచ్ అధికార పార్టీ నాయకుడు కావటం వల్లే పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరగటం వల్లే ఈ అంశాల వివరాలను బయటికి వెల్లడించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రికార్డులో వర్క్ సైడ్ ఫొటోస్ చూపించలేదని తెలిపారు. చేసిన పనిని పరిశీలించి రోల్ కాల్ నిర్వహించలేదని



నివేదికలో వెల్లడించారు. ఎస్టిమేట్ నందు అధికారుల సంతకాలు లేవని తెలిపారు. చేసిన పని లెక్క లేకుండా ఉన్న మస్టర్లకు వైట్ నల్ ఉపయోగించారని, ప్లాంటేషన్ లో 100 మొక్కలు వేయగా వాటిలో 46 ముక్కలు చనిపోయాయని నిర్ధారణ అయినట్లు తనిఖీ బృందం సభ్యులు తెలిపారు. 19 వర్కులకు ఐడి నందు పని జరగలేదని తెలిపారు. ఇవన్నీ పరిశీలించిన పిడి వెరుగు విద్యాసంధన పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి ఈ రికార్డు ప్రకారంగా మరల అవకతవకలు ఏమైనా జరిగినచో మీరు ఉద్యోగం వదిలేసి ఇంటికి పోవలసి వస్తుందని మండిపడ్డారు. తాను ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదని సర్పంచ్ అధికారులకు చెప్పడం జరిగింది. ఎటువంటి అవకతవకలకు పాల్పడ నప్పుడు గ్రామసభ సమయంలోను మండల స్థాయిలో నిర్వహించిన ప్రజా వేదికలోనూ తన అనుచరులను ఎందుకు తీసుకువచ్చారో మండల ప్రజలలో చర్చ మొదలైంది. మండలంలో 22 మంది సర్పంచులు ఉన్నారు. 21 మంది సర్పంచులు ఒంటరిగానే ప్రజావేదికకు హాజరయ్యారు. రాపల్లి సర్పంచ్ మాత్రం తన అనుచరులతో హాజరయ్యారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామ సభలో ప్రవేశపెట్టిన నివేదికలను కొన్నింటిని మండల ప్రజా వేదికలో ప్రవేశపెట్టకపోవడంలో ఆంతర్యమే మిటో మిస్టరీగా మారింది. మండలంలో 22 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉండగా ఏ గ్రామపంచాయతీ కార్యదర్శి పై పిడి ఇటువంటి వ్యాఖ్యలు చేయలేదు. ఒక్క రాపల్లి కార్యదర్శిపై మాత్రమే ఘాటుగా స్పందించి హెచ్చరించారు.

ఒకవైపు గ్రామ సభలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని గ్రామ తనిఖీ బృందం సభ్యులు స్పష్టంగా నివేదికలు ప్రవేశపెట్టారు. ప్రజా వేదికకు అందరూ సర్పంచులు లాగే రాపల్లి సర్పంచ్ రాకుండా తన అనుసర బలగాన్ని వెంట తీసుకొని రావటం పట్ల ప్రజా వేదికలో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## తుర్కయంజాల్ మున్సిపల్ లో అంగరంగ వైభవంగా బోనాల పండగ



ఇబ్రహీంపట్నం తేదీ 24 ప్రజా పాలన ప్రతినిధి :తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ బోనాల పండుగ సందర్భంగా. శ్రీశ్రీ పోచమ్మ మైసమ్మల కు అమ్మవారికి నైవేద్యం వైవిధ్యాలతో అంగరంగ వైభవంగా బోనాల సమర్పించరు కొత్త కుర్మా మంగమ్మ మాట్లాడుతూ అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి అమ్మవారి కృప కటాక్షములు తుర్క యంజాల్ గ్రామ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఆషాడ మాసంలో పాడి పంటలతో పసు సంపదతో నిండుకున్న కుండల వలె వరి ధాన్యాలతో రేపు రాబోయే రోజుల్లో ప్రజలంతా సస్య శ్యామలంగా మైసమ్మ పోచమ్మ దీవెనలు ఉండాలని కొత్త కూర్మ మంగమ్మ ఆ మహాతల్లుల దీవెనలు ఇచ్చే విధంగా ఆమె కోరుకున్నట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలి: డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్




ఆసిఫాబాద్ జిల్లా జూలై24(ప్రజాపాలనప్రతినిధి) : దేశంలో రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగాన్ని నివారించే విషయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమై, నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తుందని, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సందర్భంగా కోట రమేష్ మాట్లాడుతూ అనేక రాష్ట్రాలలో రోజురోజుకు తీవ్రంగా నిరుద్యోగం పెరిగిపోతోందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్డున పడే పరిస్థితి ఉందని, ఉద్యోగం ఉపాధి కల్పించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ప్రభుత్వం ఉద్యోగాల మాట పక్కనబెట్టి మత విద్వేషాలను రెచ్చగొడుతూ నిరుద్యోగుల పైన అనేక దాడులు చేస్తోందన్నారు. అందుకే డివైఎఫ్ఐ బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని, రానున్న రోజులలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కనిపించకపోతే, అధిక సంఖ్యలో నిరుద్యోగులతో చలో ఢిల్లీ సెప్టెంబర్ 3న పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో 20 రోజులుగా కురుస్తున్న వర్షాలతో కేబీ జిల్లాలో మారుమూల గ్రామాలలో, రోడ్లు, ఇండ్లు, రహదారులు చెడిపోయాయి, సరైన సహాయక చర్యలు అందించాలని, విద్య వైద్యం పూర్తిస్థాయిలో అందించాలి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుబోర్కుటే శ్యామ్ రావు, గోడిసెల కార్తీక్, రాజ్ కుమార్, టికానంద్, మాలాశ్రీ, పవన్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు కలయిక వాకర్స్ క్లబ్ చేయూత




మధిర జులై 24 ప్రజా పాలన ప్రతిని దఇటీవల కురిసిన వర్షాలకు సర్వం కోల్పోయిన బాధితులు ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ద్వారా నగదు, వస్తు,దుస్తు రూపాల్లో విరాళాలను స్వీకరిస్తున్నట్లు మధిర ఎర్రుపాలేం మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, బండారు నాగరాజు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం మధిర పట్టణంలో ఉపాధ్యాయులు మరియు మిత్రుల సహకారంతో విరాళాల మరియు దుస్తుల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఇరుకుల్ల బాలకోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి పరంకుశం శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షులు వి సునీల్ కుమార్ టివి రెడ్డి కోశాధికారి రంగిశెట్టి శ్రీనివాసరావు కర్లపూడి వాసు తదితరుల నాయకత్వంలో టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం సందర్శించి దుస్తులు మరియు విరాళాలు యుటిఎఫ్ నాయకులకు అందించినట్లు వారు తెలిపారు కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులైన లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి క్లబ్ పక్షాన పదివేల 116 రూపాయలు మైలవరపు వీరభద్రం రైస్ బ్యాగ్ అందించారు. రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయులు మొండ్రు ఆశిర్వాధం రెండు వేల అందించారు. కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు సునీల్ కుమార్ టివి రెడ్డి మాట్లాడుతూ గోదావరి వరదల వల్ల శిబిరాల్లో తలదాచుకుంటున్న బాధితులకు సాయం అందించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తీసుకొని నిర్ణయం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు చాట్ల సాధు సమాధానం దొండపాటి రమేష్ వంకాయలపాటి వెంకటేశ్వరరావు దనిశెట్టి భాస్కరరావు మరియు కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు

### ప్రథమ చికిత్స అందించిన 108 సిబ్బంది



బోనకల్, జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి: రైలు నుండి ప్రమాదవశత్తూ జారిపడిన వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ బలలాగ్ జిల్లా,తర్వావాజ్ గ్రామానికి చెందిన పిర్స్ అవియాష్ రామ్ (28) అనే వ్యక్తి మధ్యప్రదేశ్ నుండి తమిళనాడు లోని కన్యాకుమారి పవర్ ప్లాంట్ లో కూలి పనికి రైల్ లో వెళుతుండగా బోనకల్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుండి జారిపడి తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది కోట భాను సహన్, కలసాని వెంకటరావు క్షతగాత్రునికి ప్రథమ చికిత్స అందించి జిల్లా ప్రధాన ఆసుపత్రి కి తరలించారు.

## నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కమలాకర్ పుట్టినరోజు వేడుకలు



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపల్ సీతారాంపేట గ్రామానికి చెందిన టేకుల కమలాకర్ రెడ్డి ఎమ్మెన్నార్ యువసేన అధ్యక్షులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు నిత్యం ప్రజా సేవకుడై పనిచేస్తున్న యువ నాయకుడు మర్రి నిరంజన్ రెడ్డి జాడల్లో ప్రజా సేవకు అంకితమై



మరి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్న ప్రజానాయకుడిగా పేరొందిన కమలాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని కమలాకర్ రెడ్డి తెలిపారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పెద్దలకు శ్రేయోభిలాషులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని నాకు ప్రత్యేక ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించినప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రాయికల్ మండలాన్ని రెండు మండలాలుగా చేస్తాం: ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్, జూలై 24, (ప్రజాపాలన ప్రతినిధి)రాయికల్ మండలం చాలా పెద్దది జగన్నాథపుర్ మొదలుకొని సింగర్రావుపేట గ్రామం వరకు సుమారు 30 కిలోమీటర్ల పొడవుతో కూడుకున్న పెద్ద మండలం గా ఉందని,రాయికల్ పట్టణంలో ఆదివారం ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా: కే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత నాలుగైదు సంవత్సరాలలో రాయికల్ పట్టణం చాలా అభివృద్ధి చెందిందని 12 కోట్ల రూ.ల విలువగల అభివృద్ధి పనులు చేశామని దాంట్లో భాగంగా 11 కోట్ల రూ.ల తోసి.సి రోడ్లు, 6.50 కోట్ల రూ.ల టెండర్లు ఖరారైనవని,పట్టణంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేశామని 1కోటి 50 లక్షల రూ.లతో పెద్ద చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా,80 లక్షల రూ.లతో మరో స్మశాన వాటిక ఏర్పాటుచేస్తున్నామని ఇప్పటికే మౌలిక వసతులు మెరుగుపడ్డాయని ఆయన తెలిపారు.రాయికల్ మండలాన్ని రెండు మండలాలుగా చేయాలన్న డిమాండ్ తో కూడిన ప్రతిపాదనలు వచ్చాయన్నారు,దానికి అనుగుణంగా పరిశీలించి సమీక్ష చేస్తే వడ్డె లింగాపూర్ గ్రామానికి రెవెన్యూ స్థలం లేదని పక్కనే ఉన్న భూపతిపూర్ గ్రామానికి రెవెన్యూ స్థలం ఉన్నది,ఈ విషయంపై ప్రజల అభిప్రాయాలు, భిన్నభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అందరిని ఏక అభిప్రాయానికి తీసుకువచ్చి వడ్డె లింగాపూర్,భూపతిపూర్ గ్రామాల కలయికతో తప్పకుండా నూతన మండలం గా ఏర్పాటు చేస్తామని నూతనంగా ఏర్పాటు చేసే మండలాలు 7ఎంపీటీసీ స్థానాలు ఖచ్చితంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ పద్ధతిలో నూతన మండలాలను చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,రాయికల్ ఎం.పీ.పీ సంధ్యారాణి, జెడ్.పి.టి.సి అశ్వినిజాదవ్ టి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### శాంతి నిలయంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన టిఆర్ఎస్ నాయకులు



బోనకల్, జులై 24 ప్రజా పాలన ప్రతినిధి: టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలోని శాంతి నిలయంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, టిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ , కొనకంచి నాగరాజు, కాకాని శ్రీనివాసరావు, ఇటికాల శ్రీనివాసరావు, బంధం నాగేశ్వరరావు, బోనకల్ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ, షేక్ నజీర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ సైదా, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సైదా, చెరుకు రామకృష్ణ , రాజారావు, చావా హనుమంతరావు, ఇబ్రహీం, ముత్తారపు వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో రాజ్యాంగం హక్కులపై దాడి

### కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి సురేష్



ఆసిఫాబాద్ జిల్లా జులై24(ప్రజాపాలన, ప్రతినిధి) : కేంద్రంలోని బీజేపీ పాలనలో రాజ్యాంగ హక్కులకు భంగం కలుగుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో జిల్లా రెండవ మహాసభలు జాడి మల్లయ్య అధ్యక్షతనలో జరిగాయి. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన, ఆశయాల జెండాను సంఘం జిల్లా అధ్యక్షుడు జాడి మల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిప్పారపు సురేష్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో దళితుల హక్కులు హరించ బడుతున్నాయని అన్నారు. మతం జాతి కులం లింగవివక్ష నిషేధించబడిన బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దేశవ్యాప్తంగా నేటికీ వివక్ష తీవ్రంగా కొనసాగుతుందని అన్నారు. కావున రాజ్యాంగ హక్కులు నేడు ప్రమాదంలో ఉన్నాయని, వాటి రక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు.“కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకరన్ మాట్లాడుతూ” తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం దళిత బందును ప్రవేశపెట్టి ఎమ్మెల్యేలకు ప్రక్రియను ఇవ్వడంతో అర్హులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్, నాయకులు వినోద్,శ్రీనివాస్, శ్యామ్ రావు, రవి, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానం

మధిర జులై 24 ప్రజాపాలన ప్రతినిధి మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ, పొలిటికల్ సైన్స్, మరియు కంప్యూటర్ అప్లికేషన్ బోధించేందుకు అతిథి అధ్యాపకులు నియామకం కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శాస్త్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీహెచ్డీ చేసి నెట్, సెట్, బోధనా అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 26 నుండి 28 లోపు మధిర డిగ్రీ కళాశాలలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 30న ఉదయం 10 గంటల ముప్పై నిమిషాలకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూకి హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

# దిద్దుబాటు చర్యల్లో సర్కార్



కరీంనగర్, జూలై 24 :తెలంగాణ ప్రభుత్వ అద్భుత కట్టడం అభాసుపాలైంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని రెండు కీలక పంప్ హౌస్‌లు వరద నీటిలో మునగడంతో రీ డిజైన్‌ను తప్పు పడుతున్నారు. ఈ ప్రాజెక్ట తప్పిదాలను తెరకెక్కుండా టీఆర్ఎస్ చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. రాజకీయాల్లోకి లాగకుండా కొత్త అంశాలను తెరపైకి తీసుకువస్తోంది. అనుకున్నట్టే.. సర్కారు ప్లాన్‌సక్సెస్ అవుతోంది. విపక్షాలు కాళేశ్వరం కథల నుంచి బయటపడుతున్నారు. కీలక అంశంలో సైతం చేతులెత్తేశారు. ఇప్పుడు దీనిపై అంతా సైలెంట్ అయ్యారు. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టను గట్టెక్కించేందుకు జల వనరుల శాఖ విశ్వ ప్రయత్నాలే చేస్తోంది. లోపల చాలా అనుమానాలున్నా.. మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. ఇదే సమయంలో విపక్షాలు సైతం దారి మళ్లాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన తప్పులు, లోపాలను బయటకు రాకుండా సర్కారు ఉన్నఫళంగా గట్టి చర్యలు చేపట్టింది. ఈ ప్రాజెక్టు దగ్గరకు వెళ్లకుండా రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసింది. ఇటీవల పలువురు అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తే.. తిప్పి పంపించారు. 144 సెక్షన్ అంటూ నిర్బంధం పెట్టారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం నుంచి ఏదో ఓ సందర్భంలో వ్యతిరేకంగా మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ఆకునూరి మురళి ఐదు రోజుల ముందుగానే అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ, మధ్యలోనే అడ్డుకున్నారు. మీడియాకు అక్కడ అసలే ఎంట్రీ లేదు. తాజాగా తీన్మార్‌మల్లన్న, తొలి వెలుగు ప్రతినిధుల బృందం భారీ సంఖ్యలో వెళ్లేందుకు చూసినా అడ్డుకుని, అరెస్ట్ చేశారు. ఇప్పుడు ఇంజినీర్లకు మినహా ఎవరికీ అవకాశం లేదు. అంతేకాదు.. అక్కడి ఫొటోలు, వీడియోలు బయటకు వస్తే ఇంజినీర్లదే బాధ్యతగా హెచ్చరించారు. వాస్తవానికి, కాళేశ్వరం లోపాలు విపక్షాలకు అతిపెద్ద ఆయుధాలు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసారి చెప్పుకునే బ్రహ్మాస్త్రం ఇదే ప్రాజెక్ట. ఎనిమిదేండ్ల పాలనలో ప్రధాన పథకం ఇదే. ఇలాంటి కాళేశ్వరం ప్రాజెక్టు పంప్ హౌస్‌లు నీట మునగడంపై బీజేపీ మౌనం పాటిస్తోంది. దీనికి ప్రధాన కారణం.. ప్రాజెక్టు అనుమతులన్నీ కేంద్రం ఇవ్వడమే. మూడో టీఎంసీ పనులకు మినహా.. దాదాపు 10 అనుమతులు కేంద్రం జారీ చేసింది. అంతేకాకుండా కొన్ని బ్యాంకుల నుంచి అప్పుకు కూడా ఆమోదం చెప్పింది. కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా తీసుకునే అప్పులపై బ్యాంకులు ఇబ్బంది పెట్టకుండా కేంద్రం నుంచి గతంలో స్పష్టమైన ఆదేశాలున్నాయి. ప్రస్తుతం హెడ్‌రెగ్యులేటర్‌లాక్‌ఉండగానే పంప్‌హౌస్‌లు మునిగాయి. దీనికి రీ డిజైన్‌కారణమనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. కానీ, ఇప్పుడు ఈ ప్రాజెక్టు లోపాలపై గళమెత్తితే.. కేంద్రంపై రిమార్కు వస్తుందనే ఉద్దేశంతో బీజేపీ అసలు మాట్లాడటమే లేదు. ఈ ప్రాజెక్టుపై బీజేపీ ఎలాంటి వ్యాఖ్యలు చేసినా టీఆర్ఎస్ఎదురుదాడికి అస్త్రాలు సిద్ధం చేసుకుంది. కేంద్రమే అనుమతులిచ్చిన ప్రాజెక్టును ఎలా తప్పుపడుతారంటూ ఎమ్మెల్యేల నుంచి సీఎం దాకా బీజేపీని ఇరుకున పెట్టేందుకు సిద్ధమైంది. కానీ, ఒకవిధంగా బీజేపీ వ్యూహాత్మకంగా మౌనం దాల్చడంతో.. టీఆర్ఎస్ కొంత అసంతృప్తికే గురైనట్లు కనిపిస్తోంది. అందుకే మంత్రులు, ప్రజాప్రతినిధులతో కాకుండా కేవలం ఇంజినీర్లు, ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే ఇరిగేషన్‌నిపుణులతో మాత్రమే ప్రచారానికి దిగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు మునగడంపై వస్తున్న విమర్శలను అధికారబృందంతోనే ఖండిస్తోంది. జల వనరుల శాఖ స్పెషల్‌చీఫ్ సెక్రెటరీ నుంచి కిందిస్థాయి ఇంజినీర్ల వరకు ఏదో ఓ సందర్భంలో కౌంటర్‌ఇస్తూనే ఉన్నారు. ప్రధానంగా బీజేపీ నుంచి ఎలాంటి విమర్శలు లేకపోవడంతో టీఆర్ఎస్‌కూడా సైలెంట్‌గా వ్యవహరిస్తోంది. కీలకమైన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన ఈ పరిణామాలకు వాస్తవానికి కాంగ్రెస్‌కు మంచి అస్త్రాలే. కానీ, తొలి రెండు రోజులు ప్రకటనలు, ట్విటర్లకు పరిమితమైంది. ఆ తర్వాత అసలు ఈ విషయాన్నే వదిలేసింది. టీఆర్ఎస్ సర్కారు తమ అతిపెద్ద డ్రీమ్‌ప్రాజెక్టుగా చెప్పుకునే ఈ కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలు, రీ డిజైనింగ్ తప్పిదాలపై కాంగ్రెస్‌కూడా ఎందుకు మౌనంగా ఉంటుందనేదే మిలియన్‌డాలర్ల ప్రశ్నగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన ఈ అంశాల నుంచి దారి మళ్లించడంతో గులాబీ బాస్, సీఎం కేసీఆర్ సక్సెస్‌అయ్యారు. గతంలో చిన్న చిన్న చెక్‌డ్యాంలు చెడిపోతేనే నిరసనలకు దిగే విపక్షాలు ఈ అతిపెద్ద ప్రాజెక్టు అంశంలో కనీసం వేలెత్తి చూపించకపోవడం, ప్రశ్నించకపోవడంలో టీఆర్ఎస్ హ్యాపీగా ఉంటోంది. ముందుగా క్లౌడ్‌బరెస్ట్, ఆ తర్వాత పోలవరం అంటూ కాళేశ్వరం అంశాన్ని వ్యూహాత్మకంగా దారి మళ్లించారు. ఈ ప్లాన్ వర్కవుట్ అయి, విపక్షాలు కూడా ఫెయిల్యూర్ అవుతున్నాయి. వరదల సమయంలో ప్రాజెక్టుల్లోకి నీరు రావడం సహజమే అనే ఒకే ఒక్క అంశంతో ప్రభుత్వం ఈ అపవాదు నుంచి బయటపడుతోంది. కానీ, ఇరిగేషన్ రిటైర్డ్ఇంజినీర్లు, గతంలో అదే జిల్లాకు కలెక్టర్‌గా పని చేసి, ఈ ప్రాజెక్టు నిర్మాణం నుంచి అన్నీ తెలిసిన రిటైర్డ్ఐఏఎస్ఆకునూరి మురళి వంటి వారు మాత్రం తప్పుడు ప్రాజెక్టు, డిజైనింగ్ లోపం అంటూ నెత్తీనోరూ బాదుకుంటున్నారు. దీనికి సంబంధించిన కొన్ని కీలకమైన ఫైళ్లు కూడా తన వద్ద ఉన్నాయంటూ విపక్షాలకు తెలిసి వచ్చేలా చెప్పారు. కానీ, వారి నుంచి ఆధారాలు తీసుకునేందుకు కూడా ఎవరూ ముందుకెళ్లడం లేదు. ఈ ప్రాజెక్టు డిజైనింగ్‌విూద ఇప్పటికే రిటైర్డ్ఇంజినీర్లు లక్ష్మీనారాయణతో పాటు పలువురు మిడియా ముందు చెప్పారు. రిటైర్డ్ఐఏఎస్‌మురళి కూడా అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ, రాష్ట్రంలోని విపక్షాలు మాత్రం సీఎం కేసీఆర్‌చక్రంలో చిక్కుకుని.. అసలు విషయాన్ని పక్కకు పడేశాయి.

## సర్వే సంస్థలకు కేసీఆర్ డెడ్ లైన్

(మొదటి పేజీ తరువాయి)

ఆగస్టు 15 వరకు అందజేయాలని గులాబీ బాస్ పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అందుకోసం పార్టీ నేతలు సర్వేలను స్పీడ్ చేసే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. సర్వే రిపోర్టులు ఆగస్టు 15 వరకు ఇవ్వాలని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశించడంతో ఏం చేయబోతున్నారనేది సస్పెన్స్ గా మారింది. టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన నాటి నుంచి కేసీఆర్ ఏం నిర్ణయం తీసుకుంటారో ఎవరికీ అంతుపట్టదు. ఆయన తీసుకునే నిర్ణయాలు ఆయనకు తప్ప మరొకరితో కూడా చర్చించరని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలపై పట్టు, ప్రజల నాడి తెలిసిన వ్యక్తి కేసీఆర్ కావడంతో సందర్భానుసారం ప్రజల్లోకైనా, ఎన్నికలకైనా వెళ్తుంటారు. ఉద్యమ సమయంలో రాజీనామాలైనా, 2018లో ముందస్తు ఎన్నికలైనా ఎవరు ఊహించని పరిణామమే. అయితే ఈసారి కూడా ముందస్తు ఎన్నికలకు వెళ్తారనేది ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నప్పటికీ ఇప్పటి వరకు కేసీఆర్ ఎక్కడ ప్రస్తావించలేదు. కేటీఆర్ కూడా ముందస్తు ఎన్నికలపై వస్తున్న వార్తలను సైతం ఖండించారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని పార్టీలు మాత్రం ప్రజల్లోకి వెళ్లి విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ సర్వే సంస్థలను నివేదికలు ఇవ్వాలని 15వ తేదీని నిర్దేశించడంతో అసలు ఏం జరుగబోతోందనేది అర్థంకాని పరిస్థితి నెలకొంది. నివేదికల ఆధారంగా 2018లో వెళ్లిన మాదిరిగానే ముందస్తుకు వెళ్తారా? లేకుంటే ఏయే నియోజకవర్గాల్లో పార్టీ బలహీనంగా ఉందో అక్కడ పటిష్టతకు చర్యలు చేపడతారా? లేకుంటే బలమైన అభ్యర్థుల వివరాలను తెలుసుకుంటారా అనేది సస్పెన్స్ గా మారింది. ఏదీ ఏమైనప్పటికీ సర్వే సంస్థలు ఏం నివేదికలు ఇస్తాయోనని పార్టీ ఎమ్మెల్యేలతో పాటు నేతల్లో హాట్ టాఫిక్ గా మారింది.

## కామారెడ్డిలో మంకీపాక్స్ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపామని డీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే సదరు వ్యక్తిని హైదరాబాద్‌లోని ఫీవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతనికి దగ్గరగా ఉన్న ఆరుగురిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు. వారికి ఎలాంటి లక్షణాలు లేవని, ముందుజాగ్రత్తగా ఐసోలేషన్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ సలహాలు సూచనలిస్తున్నారని పేర్కొన్నారు. అయితే, మంకీపాక్స్ ప్రాణాంతకం కాదని.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డీహెచ్ వివరించారు.

## జూరాల ప్రాజెక్టు కొనసాగుతున్న వరద ఉధృతి

మహబూబ్‌నగర్: జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఇన్‌ఫ్లో 47 వేల క్యూసెక్కులుగా ఉండగా, ఔట్‌ఫ్లో 42,621 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 318 అడుగులు కాగా, ప్రస్తుతం 317 అడుగులు ఉంది. జూరాల పూర్తిస్థాయి నీటినిల్వ 9.657 టీఎంసీలుగా ఉండగా, ప్రస్తుతం 7.627 టీఎంసీలుగా ఉంది.

## పార్స్ ఏ.పీ స్టేట్ సెక్రటరీ(ఎంప్లాయిస్ విభాగము) కు చెన్నుపల్లి నాగరాజు వర్మ నియామకం




జులై 24 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేడ్కర్ రాజ్యాధికారి సమితి పార్స్ ఏ.పీ స్టేట్ ఎంప్లాయిస్ విభాగము కు స్టేట్ సెక్రటరీ గా , చెన్నుపల్లి నాగరాజు వర్మ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవి కుమార్ , చెన్నుపల్లి నాగరాజు వర్మ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు గుంటూరు మరియు నరసరావుపేట పార్లమెంట్స్ పరిధిలొ రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా వీరి పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. చెన్నుపల్లి నాగరాజు వర్మ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

# చేరికలకు కండిషన్స్ అప్లై



హైదరాబాద్, జూలై 24 :ఈ మధ్య కాలంలో కాంగ్రెస్‌లో చేరికలు జోరు పెరిగింది. అదే స్థాయిలో విభేదాలు ఉన్నాయి. అంతా హైకమాండ్ పేరు చెప్పి కండువాలు కప్పేస్తుండటంతో.. సీనియర్లకు కాలుతోందట. దీనిపై ఢిల్లీకి అదేపనిగా ఫిర్యాదులు వెళ్లడంతో.. హైకమాండ్ తరుణోపాయం సూచించిందట. దానిపైనే ప్రస్తుతం కాంగ్రెస్‌లో చర్చ సాగుతోంది. అదేంటో ఈ స్టోరీలో చూద్దాం. తెలంగాణ కాంగ్రెస్‌లో చేరికలపై గొడవలు కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో మొదలైన పంచాయితీ ఇంకా కొనసాగుతూనే ఉంది. భట్టిని ఢిల్లీకి పిలిచి చర్చించారు. అయినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో.. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదులు కంటిన్యూ అవుతున్నాయి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో చేరికల సమాచారం తనకు లేదని పీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ అభ్యంతరం వ్యక్తం చేశారు. యాష్కీతో పాటు? దామోదర రాజనర్సింహ? లాంటి నేతల నుంచి ఢిల్లీకి ఫిర్యాదులు వెళ్లాయి. తాజాగా హుస్నాబాద్ ప్రవీణ్ రెడ్డీ చేరిక తో కొందరు నేతలు మళ్లీ కంప్లయింట్ చేశారు. మెట్ పల్లి జెడ్పీటీసీ చేరికలపై మధుయాష్కీకి, ఖమ్మం జిల్లా చేరికపై భట్టికి, దేవరకొండ చేరికలపై ఉత్తమ్ కి, మెదక్ చేరికపై దామోదర రాజనర్సింహకి సమాచారం లేదని అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయట. వరసగా ఫిర్యాదులు రావడంతో.. కొంత క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది అధిష్ఠానం. పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారికి .. ఆ జిల్లా నేతలకు సమాచారం లేకుండా పార్టీలో ఎలా చేర్చుకుంటారని అధిష్ఠానానికి ఫిర్యాదు వెళ్తున్న తరుణంలో కాంగ్రెస్ కొంత స్పష్టత ఇచ్చింది. చేరికలపై ఢిల్లీ పెద్దలకు రేవంత్‌రెడ్డి చెబుతున్నా.. స్థానిక నాయకత్వానికి ఆ సమాచారం వెళ్లడం లేదనేది ప్రధాన అభ్యంతరం. అందుకే సమస్యను కొలిక్కి తెచ్చింది. ఇకపై పార్టీలో ఎవరు చేరుతున్నా.. 48 గంటల ముందు ఏఐసీసీ కార్యదర్శి బోసురాజుకు సమాచారం ఇవ్వాలని నిర్ణయించారట. బోసురాజు ఆ తర్వాత సంబంధిత జిల్లా నేతలకు.. స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వాలని పార్టీ పెద్దలు సూచించినట్టు తెలుస్తోంది. వాస్తవానికి ఇలాంటి సమస్యలు వస్తాయనే కాంగ్రెస్‌లో చేరికల కమిటీ వేశారు. దానికి మాజీ మంత్రి జానారెడ్డి ఛైర్మన్. ఆ కమిటీ ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు జరిగిన చేరికలు ఏవీ అక్కడ చర్చించిన ధాఖలాలు లేవు. నామ్‌ కే వాస్తేగా మారిపోయింది చేరికల కమిటీ. ముందుగా సమాచారం లీకైతే.. చేరేవారు జారిపోతారనే ఆందోళన రేవంత్ శిబిరంలో ఉంది. దానికి మిగతా సీనియర్లు ఒప్పుకోవడం లేదు. సమిష్టిగా నిర్ణయం తీసుకోవాల్సిన చోట ఏకపక్ష చర్యలను స్వాగతించలేమని చెబుతున్నారు. కాంగ్రెస్‌లో ఇన్నాళ్లూ చేరికలు ఎందుకు లేవు.. అభ్యంతరాలు చేప్పే నాయకులకు వచ్చే నష్టం ఏంటి? ఎమ్మెల్యే టికెట్ ఆశించి చేరింది ఇద్దరే అయినా.. వాటిపై జిల్లా నాయకులతో చెప్పామన్నది పీసీసీ చీఫ్ వర్గం వాదన. అధిష్ఠానం మాత్రం 48 గంటల ముందుగా సమాచారం అనే నిబంధన పెట్టింది. మరి ఈ రూల్ వర్కవుట్ అవుతుందో లేక.. చేరికల కమిటీ మాదిరే దానిని పక్కన పడేస్తారో తెలియదు. ప్రస్తుతానికైతే రేవంత్ టీమ్‌పై పైచెయ్యి సాధించామనే అభిప్రాయంలో పార్టీ నేతలు ఉన్నారట. మరి.. ఇకపై చేరికల విషయంలో ఎలాంటి గొడవలు తెరపైకి వస్తాయో చూడాలి.



ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 25, జులై 2022

## తీరుమారని 'ఉన్నతశ్రేణి'

సమాజానికి దీపధారులుగా దాని అభ్యున్నతికి పాటుపడవలసిన ఉన్నతశ్రేణి విద్యాసంస్థలు అందుకు విరుద్ధమైన పోకడలు పోతున్నాయని తాజాగా పార్లమెంటుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సమర్పించిన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ రేటింగ్‌ల మాటెలా ఉన్నా దేశంలో ఇప్పటికీ ఉన్నతశ్రేణి మేధో కేంద్రాలుగా ఐఐటీ, ఐఐఎంలదే అగ్రస్థానం. ఎన్నడో 50వ దశకంలో ప్రథమ ప్రధాని నెహ్రూ హయాంలో ఈ సంస్థలు మొగ్గతొడిగి క్రమేపీ విస్తరించాయి. కానీ వాటి ఆలోచనా శైలి, పనితీరు మాత్రం ఆ కాలంలోనే ఉండిపోయాయన్న సందేహం కలుగుతుంది. నిరుడు ఢిల్లీ ఐఐటీలోని 8 విభాగాల్లో పరిశోధనలు చేసేందుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందినవారు 637 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో ఒక్కరంటే ఒక్కరిని కూడా తీసుకోలేదు. మొత్తం 53 పీహెచ్‌డీ సీట్లుంటే ఆర్థికంగా వెనకబడిన కోటా(ఈడబ్ల్యూఎస్) కింద వచ్చిన 1,362 దరఖాస్తుల నుంచి ఆ సీట్లకు ఎంపిక చేశారు. దేశంలోని మరో 9 ఐఐటీల్లో కూడా పరిస్థితి ఏమంత మెరుగ్గా లేదు. హైదరాబాద్, తిరుపతి ఐఐటీలు సహా ఎనిమిదింటిలో కొన్ని విభాగాల్లో అసలు ఎస్టీ విద్యార్థులే లేరు. మండీ ఐఐటీ అయితే ఎస్టీలతోపాటు ఎస్సీల నుంచి ఒక్కరంటే ఒక్కరిని కూడా తీసుకోకుండా చరిత్ర సృష్టించింది. ఎనిమిది ఐఐటీల్లో ఆరు సబ్జెక్టుల్లో ఓబీసీలకు స్థానమే లేదు. ఈ ఐఐటీల్లో హైదరాబాద్, తిరుపతి కూడా ఉన్నాయి. అటు ఐఐఎంల వాలకం కూడా ఇంతే. ఈ సంస్థలు కూడా పీహెచ్‌డీ సీట్లలో నిబంధనలన్నిటినీ గాలికొదిలాయి. పీహెచ్‌డీ సీట్లలో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, ఓబీసీలకు 27 శాతం వాటా దక్కాల్సి ఉండగా 2018-19 మొదలుకొని 2021-22 విద్యాసంవత్సరం వరకూ ఏటా కనీసం 4 శాతం కూడా ఆ వర్గాలకు రాలేదు. ఉన్నత శ్రేణి విద్యాసంస్థలకు స్వయం ప్రతిపత్తి ఉండాలనీ, వాటిపై మితిమీరిన ప్రభుత్వ నియంత్రణ ఉండరాదనీ అందరూ కోరుకుంటారు. వర్తమానంలో ఎదురయ్యే సవాళ్లకు దీటుగా ఆలోచించేలా, సంక్లిష్ట సమస్యలకు మెరుగైన పరిష్కారాలను రూపొందించేలా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఆ ప్రతిపత్తి తోడ్పడాలి తప్ప అట్టడుగు వర్గాలవారి అవకాశాలకు గండికొట్టేందుకు కాదు. ఉన్నత శ్రేణి విద్యాసంస్థలు కావొచ్చు, మరేవైనా కావొచ్చు... అవి వైవిధ్య భరిత భారత సమాజాన్ని ప్రతిబింబించాలి. అన్ని వర్గాలవారికీ అందులో భాగస్వామ్యం ఉండాలి. దీనివల్ల రెండు రకాల ప్రయోజనాలుంటాయి. భిన్న వర్గాలవారు కలిసి చదువుకోవడంవల్ల సమాజ పోకడలు ఎలా ఉంటాయో, పరిష్కారాలు ఆలోచించే తీరెలా ఉండాలో అందరికీ అవగాహన కలుగుతుంది. అది అంతిమంగా సమాజ అభ్యున్నతికి దోహదపడుతుంది. ఉన్నతశ్రేణి విద్యాసంస్థల సారథులు విశాల దృక్పథంతో వ్యవహరిస్తే అదేమంత కష్టం కాదు. కానీ ఇప్పుడు వెల్లడైన నివేదికలు గమనిస్తే ఆ సంస్థలు శల్యసారథ్యంతో కునారిల్లుతున్నాయనీ, రిజర్వేషన్ల మౌలిక ఉద్దేశమే దెబ్బతింటున్నదనీ అర్థమవుతుంది. ఆరేళ్ల క్రితం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో రోహిత్ వేముల ఆత్మహత్య ఉదంతమైనా, మూడేళ్లక్రితం ముంబైలోని ఉన్నత శ్రేణి వైద్య కళాశాల పీజీ విద్యార్థిని పాయల్ తాడ్వి ప్రాణం తీసుకున్న వైనమైనా వాటి సారథుల వైఫల్యాలనూ, ఆ విద్యాసంస్థల నిర్వహణ తీరునూ పట్టిచూపాయి. ఈ ఉదంతాలు మీడియాలో ప్రముఖంగా వచ్చాయి. కానీ మీడియాకు ఎక్కని, కారణాలు వెల్లడికాని ఆత్మహత్యలు మరెన్నో చూస్తే గుండె చెరువవుతుంది. నిరుడు పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభకు అందజేసిన గణాంకాల ప్రకారం 2014-21 మధ్య ఉన్నతశ్రేణి విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు బలిదానం చేస్తే అందులో 71 మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాల పిల్లలు. ఇక మధ్యలో చదువు చాలించుకుని వెళ్తున్నవారిలో సైతం అట్టడుగు వర్గాలవారే ఎక్కువ. నిరుడు ఆగస్టులో కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం ఏడు ఐఐటీల్లో 60 శాతంమంది డ్రాపౌట్లు రిజర్వేషన్ కేటగిరీలవారే. ఉన్నతశ్రేణి విద్యాసంస్థల తీరుతెన్నులకు ఈ గణాంకాలు అద్దం పడ తాయి. దశాబ్దాల తరబడి ఈ విద్యాసంస్థలు ఇలా అఘోరిస్తుంటే పాలకులు ఏం చేస్తున్నట్టు? పార్లమెంటులో ప్రశ్నలు తలెత్తినప్పుడు వివరాలు తెప్పించుకోవడం, సభముందు పెట్టడం తప్ప మరేమీ చర్యలుండటం లేదా? పదే పదే రాజ్యాంగ విలువలకూ, నియమ నిబంధనలకూ తూట్లు పొడుస్తుంటే ప్రభుత్వాలు నిస్సహాయంగా మిగిలిపోవడం సరైందేనా? ఓబీసీ వర్గంనుంచి వచ్చిన నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నా ఇది కొనసాగడం వింత కాదా? నిజానికి ఐఐటీ, ఐఐఎంలు నెలకొల్పినప్పుడు వాటిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రాల్లోని విద్యా సంస్థలు కూడా ఎదుగుతాయని అందరూ ఆశించారు. అయితే పాఠ్యాంశాలు మొదలుకొని అన్ని విషయాల్లో మన విద్యాసంస్థలు ఈనాటికీ తీసికట్టే. బడ్జెట్‌లలో విద్యారంగానికి ఎప్పుడూ అరకొర కేటాయింపులే గనుక వాటి ఎదుగుదల ఆరోగ్యవంతంగా లేదు. అసలు ఉన్నతశ్రేణి విద్యాసంస్థల నిర్వహణే ఇంత అన్యాయంగా ఉంటే ఇతరేతర అంశాల్లో ఏం జరుగుతున్నదనుకోవాలి? అధ్యాపక నియామకాలకు ప్రధానార్హత పీహెచ్‌డీ కనుక అట్టడుగు వర్గాలవారికి అందులో దక్కే అవకాశం సామాజికంగా ఎందరికో స్ఫూర్తిదాయకమవుతుంది. మరింతమంది ఎదగడానికి తోడ్పడుతుంది. అందుకే వివిధ వర్గాలకు దక్కవలసిన వాటా కచ్చితంగా అమలయ్యేలా చూడాలి. నూరు పూలు వికసించేందుకూ, వేయి ఆలోచనలు వర్థిల్లేందుకూ ఉన్నతశ్రేణి విద్యా సంస్థలు వేదికలు కావాలి.

# ప్రశ్నే ప్రజాస్వామ్యానికి జీవనాడి



ఆదేశిక సూత్రాలనే కాదు, రాజ్యాంగం కల్పించిన హక్కులు కూడా ఆచరణలోకి రాకుండా కేంద్ర పాలకులు జాగ్రత్తపడుతున్నారు. అదేమని అడిగితే, మాటల తూటాలను కూడా బూతులుగా పరిగణిస్తున్నారు. ప్రశ్నించే గొంతులను నోరెత్తకుండా చేసి, యథేచ్ఛగా పాలన చేయడానికి రోజుకొక కొత్త చిట్కాలు వెలువడుతున్నాయి. వలస పాలకులైనా, నాడు దేశ పౌరుల స్వేచ్ఛను 'బందీ' చేయడానికి వినియోగించిన దేశ ద్రోహ నేర చట్టాన్ని రద్దు చేసు కున్నారుగానీ, మన పాలకులు దాన్నే పట్టుకుని వేలాడుతున్నారు. ఇప్పటికైనా దేశ ఉన్నత న్యాయస్థానంలో మంచి సంస్కరణలకు పునాది లేచింది. 'న్యాయం అనేది ప్రజల న్యాయబద్ధమైన హక్కుల్ని రక్షించడంలోనే కాదు, సామాజిక ఆర్థిక న్యాయాన్ని చేకూర్చడంలో కీలకమైన అంశంగా ఉండాలి.'

"ఒక వ్యంగ్య చిత్రకారుణ్ణి (కార్టూనిస్టు) దేశద్రోహ నేరారోపణపైన జైల్లో పెట్టడమంటే ఇక మన రాజ్యాంగం విఫలమైనట్టే!"

సుప్రీంకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ వై.చంద్రచూడ్

"భావ ప్రకటనా స్వేచ్ఛకు దేశం హామీ పడిన మాట నిజమే నయ్యా, ఇంతకూ నువ్వు పాలక పార్టీ మనిషివి, అవునా?"

మంజుల్ కార్టూన్ (29 జనవరి 22)

"కర్ణాటకలోని బీజేపీ పాలనలోని అవినీతి నిరోధక విభాగం అధిపతిని నేను గట్టిగా మందలించినందుకుగానూ నన్ను బదిలీ చేస్తా మని బీజేపీ పాలకులు ఢిల్లీ నుంచి పరోక్షంగా బెదిరించారు."

కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హెచ్.పి.సందేశ్ (కోర్టులో బహిరంగ ప్రకటన 13 జులై 22 నాటి వార్త)

వివిధ స్థాయుల్లో ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరులు, విధానాలు మెజారిటీ పాలక ప్రభుత్వం పేరిట దేశంలో చలామణీ అవుతున్నాయి. ఈ వాతావరణంలో రాజ్యసభను (పేరు ఎగువ సభ) పాలకపక్షం ఉపయోగించుకుంటున్న తీరు ప్రశ్నార్థకమవుతోంది. గతంలో కాంగ్రెస్ పాలకులు తమకు మెజారిటీ లోపించినప్పుడు కొన్ని కీలకమైన బిల్లులకు ఆమోదముద్ర వేయించుకోవడానికి రాజ్య సభలో అడ్డదారులు తొక్కడం మనకు తెలుసు. ఇప్పుడు ఆ తప్పుడు పద్ధతిలో భాగంగానే బీజేపీఆరెస్సెస్ కూటమి పాలకులూ రాజ్య సభను ఉపయోగించుకోవడానికి వెనుకాడటం లేదు. పరోక్ష పలుకు బడికి లేదా ప్రయత్నాలకు వేదికగా రాజ్యసభ మారుతోంది. గతంలో దేశ ప్రధాని హోదాలో పీవీ నర సింహారావు (కాంగ్రెస్)కు అత్తుబిస్తు మెజారిటీ ఉన్నప్పుడు, 'గట్టె'క్క డానికి వాటంగా ఉపయోగపడింది రాజ్యసభేనని మరచిపోరాదు. అందుకే అప్పుడూ, ఇప్పుడూ కూడా పాలకపక్షాలు రాజ్యసభ స్థానాలు పెంచుకోవడానికి అన్యమార్గాలు వెతుకుతున్నాయి. ఆ మార్గాల్లో ప్రధానమైన ఎత్తుగడగా రాష్ట్రాలను పరోక్షంగా ప్రభావితం చేయడం ఒకటి. వడ్డించేవాడు మనవాడైతే కడపంక్తిలో కూర్చున్నా పదార్థాలన్నీ బీరుపోకుండా చేరినట్టే, అలహాబాద్ కోర్టు తీర్పుతో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన పదవిని కోల్పోవలసి వచ్చినప్పుడు ఆమెను తాత్కాలికంగా గట్టెక్కించడానికి పరోక్షంగా సాయం చేసినవారు సుప్రీం న్యాయమూర్తి వి.ఆర్. కృష్ణయ్యరే! కాగా సుప్రీంకోర్టు ప్రధాన సీనియర్ న్యాయమూర్తిగా నియమితులు కావాల్సిన జస్టిస్ హెచ్.ఆర్. ఖన్నా ప్రభుత్వ వన్నాగాలకు లోనుకాకుండా ఉన్నందుకే అర్హమైన ప్రమోషన్‌ను కోల్పోవలసి వచ్చింది. అయినా ప్రజల మధ్య, న్యాయమూర్తుల మధ్య, ప్రజాస్వామ్య సంప్రదాయాల మధ్య జస్టిస్ ఖన్నా నిలబడ్డారు. అయితే, మన దేశంలో ఆయన్ని మరచిపోయాం! మరీ విచిత్రమేమంటే, ఎమర్జెన్సీ రోజుల్లో ఇందిర రాజకీయ డిటెన్షన్ ఉత్తర్వులను ఒక్క కలంపోటుతో రద్దు చేసినందువల్ల జైళ్ల నుంచి విడు దలైన రాజకీయ ఖైదీల్లో హెచ్చుమంది బీజేపీ డిటెన్యూలు కూడా ఉన్నా వాళ్లకూ ఖన్నా సేవలు గుర్తు రాకపోవడం గమనార్హం.

అంతేగాదు, బ్రిటన్‌లో రాణి క్వీన్స్ కౌన్సిల్‌లో విశిష్ట సభ్యుడైన హెచ్.హెచ్. యాస్క్విత్ (190816) ఇంగ్లండ్ ప్రధానమంత్రి హోదాలో ఉండి కూడా ఇంగ్లిష్ వాడి జైళ్లలో మగ్గుతూన్న మన బాల గంగాధర తిలక్‌ను ప్రస్తావించాడు. ప్రజానుకూలమైన జర్నలిజాన్ని (పబ్లిక్ జర్నలిజం) ఇంగ్లండ్ ప్రజలు గౌరవిస్తారనీ, అలాగే తిలక్ రాతలన్నీ పబ్లిక్ జర్నలిజంగానే పరిగణనలోకి వస్తాయనీ యాస్క్విత్ సమర్థించాడు. తిలక్ రచనల్ని పబ్లిక్ జర్నలిజంగా పరిగణించక పోతే, పత్రికా స్వేచ్ఛకే గండికొట్టినట్టు అవుతుందని హెచ్చరించాడు.

ఈ ప్రజాస్వామ్య సంప్రదాయాలను 'పరగడుపు'గా భావిస్తు న్నందునే మన పాలకులు దేశ వాస్తవ చరిత్రను పక్కకు తోస్తున్నారు. మహాత్మాగాంధీ మునిమనుమడు, చైతన్యశీలి అయిన తుషార్ గాంధీ, ఇంకా ఇతర గాంధేయులు ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ పాల కులు క్రమంగా దేశంలోని ప్రధాన గాంధేయ సంస్థలపై ఆధిపత్యం సాధించి నియంత్రించ బోతున్నారనీ, గాంధీ సిద్ధాంతాలకు భిన్నమైన సిద్ధాంతాలను చొప్పించే ప్రమాదం ఉందనీ వారు పేర్కొన్నారు. ఈ వ్యూహంలో భాగమే సావర్కార్ భజనను ముందుకు నెట్టడమని చెబుతూ, ప్రస్తుత కేంద్ర పాలకుల్ని తృప్తిపరచడం కోసం దేశ చరిత్రనే వక్రీకరిస్తున్నారనీ తుషార్ ప్రభృతులు దేశ ప్రజల్ని హెచ్చరించి అప్రమత్తుల్ని చేయవలసి వచ్చింది. ఇక, రాష్ట్రపతులను ప్రత్యక్ష ఎన్నికల ద్వారానే ఎన్నుకోవాలని భారత రాజ్యాంగ సభ సభ్యుడు ప్రొఫెసర్ కె.టి. షా అన్నారు. దీన్ని ప్రతిపాదిస్తూ ఓ చిత్రమైన వ్యంగ్యాస్త్రం రాజ్యాంగ సభ సభ్యుల పరిశీలనకు వదిలారు: "దేశ రాష్ట్రపతి దేశ ప్రధానమంత్రికి కేవలం ఓ గ్రామ్‌ఫోన్‌గా మాత్రమే పనిచేయాలని సభవారు కోరుకుంటు న్నారా?" అని షా ప్రశ్నించారు. అధ్యక్ష స్థానంలో ఉన్న వ్యక్తి తన అధి కారాలను కేంద్ర మంత్రి మండలి సహాయం, సలహాల మీద ఆధారపడి అమలు చేస్తారనీ, అందువల్ల రాష్ట్రపతులు కేవలం 'రబ్బరు స్టాంపు'గా వ్యవహరించడం కుదరదనీ లోక్‌సభ మాజీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన పి.డి.టి ఆచార్య (14 జులై 2022) వివరించారు. స్వతంత్ర భారత చరిత్రలో రాజేంద్రప్రసాద్, సర్వేపల్లి రాధాకృష్ణ లాంటి ఉద్దండులు కొన్ని విధాన నిర్ణయాలపైన ప్రభు త్వంతో బాహాటంగానే విభేదించి, ప్రభుత్వాల్ని ప్రభావితం చేయగలి గారని ఆచార్య గుర్తు చేశారు. అంతేగాదు, 'భారతదేశానికి రాష్ట్రపతులు అవసరమేగానీ, కేవలం రాష్ట్రపతి కార్యాలయ నిర్వాహ కులు మాత్రం కా'దని ఆచార్య అభిప్రాయం! ఇతర అన్ని పరిణామాలకన్నా, నేటి భారత పాలనా యంత్రాం గంలో విధాన నిర్ణయాల పరిధిలో అడుగడుగునా 'కొట్టొచ్చేట్టు' అశ్రద్ధ కనిపిస్తోంది. భారత రాజ్యాంగంలో ఏ ఆదేశిక సూత్రాలు పేద, నిరుపేద బహుజనుల భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు దోహదం చేస్తాయో ఆ సూత్రాలనే పాలకులు పక్కనబెట్టడానికి అలవాటు పడ్డారు. ' ప్రజా బాహుళ్యం పట్ల ... రాజ్యాంగం కల్పించిన హక్కుల్నే కాదు, బాధ్యతల అధ్యాయంలో పేర్కొన్న ఆదేశిక సూత్రాలను కూడా ఆచరణలోకి రానివ్వకుండా పాలకులు జాగ్రత్తపడుతు న్నారు. అదే మంటే పార్లమెంట్‌లో, శాసనసభల్లో మాటల తూటాలను బూతులుగా పరిగణించి, అసలు నోరెత్తకుండా చేసి, యథేచ్ఛగా పాలన కొనసాగించేలా రోజుకొక కొత్త చిట్కాలు వెలువడు తున్నాయి. మన వేలు విడిచిన వలస పాలకులైనా, నాడు దేశ పౌరుల స్వేచ్ఛను 'బందీ' చేయడానికి వినియోగించిన దేశ ద్రోహ నేర చట్టాన్ని ఇంగ్లండులో రద్దు చేసుకున్నారుగానీ, మన పాలకులు ఇంకా దాన్నే పట్టుకుని వేలాడుతున్నారు. కనీసం ఇప్పటికైనా దేశ ఉన్నత న్యాయస్థానంలో మంచి సంస్కరణలకు పునాది లేచింది. వాటిని కూడా అదుపు చేయాలన్న దుగ్ధ పాలకులను విడనాడటం లేదు. జస్టిస్ ఫజిల్ అలీ అన్నట్టు 'న్యాయం అనేది ప్రజల న్యాయబద్ధమైన హక్కుల్ని రక్షించడంలోనే కాదు, సామాజిక ఆర్థిక న్యాయాన్ని ఆచరణలో చేకూర్చడంలో కీలకమైన అంశంగా ఉండాలి'.

# 'సర్దుబాటు'తో అపరిమిత ప్రయోజనాలు



మార్పు నిరంతర ప్రక్రియ. పాత వాటి స్థానంలో అంత కన్నా మెరుగైన కొత్త విధానాలు, వ్యవస్థలు రావడం అనివార్యం, అభిలషణీయం కూడా. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) అమలులో భాగంగా మన రాష్ట్రంలో పాఠశాలల సర్దుబాటుకు చూపుతున్న చొరవను ఇందులో భాగంగానే చూడాలి. అర్థం చేసుకోకుండా ఒక విధానాన్ని వ్యతిరేకించడం సరైన చర్య కాదని విద్యార్థుల తల్లిదండ్రులు, విమర్శకులూ గ్రహించాలి. కొంతమంది 'మా పాఠశాలను తరలించవద్దు' అంటూ ధర్నాలకు దిగడం మనం చూస్తున్నాం. ప్రభుత్వం పాఠశాలలను తరలిస్తున్నామని ఎప్పుడూ, ఎక్కడా చెప్పలేదు. మరి ఈ ఆందోళనకారులను ఎవరు తప్పుదోవ పట్టిస్తున్నారు? మన రాష్ట్రంలో చాలా గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. వారు ఒకటి నుండి 5వ తరగతి వరకు రోజుకు 9 నుండి 18 సబ్జెక్టులను బోధించాల్సి ఉంటుందనే విషయం తల్లిదండ్రులకు చాలామందికి తెలియదు. బోధనేతర పనులైన మధ్యాహ్న భోజనం ఏర్పాటు, టాయిలెట్ మెయింటెనెన్స్, పాఠశాల ఆవరణ శుభ్రత వంటి పనులను కూడా వీరు రోజూ పర్యవేక్షించాలి. ఈ పరిస్థితుల్లో పిల్లలకు హై క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడం సాధ్యంకాదు. ఒక సబ్జెక్టును దానిలో నిష్ణాతుడైన ఒక టీచర్ బోధించినప్పుడే పిల్లలు ఎక్కువ ప్రయోజనం పొందుతారు. ఇదే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆశిస్తున్న నూతన విధానం. ఇది తెలియక పాఠశాలల ముందు ధర్నా చేస్తున్నారు. జాతీయ విద్యా విధానాన్ని అనుసరించి మన రాష్ట్రంలో విద్యా విధానంలో మరిన్ని మార్పులు వస్తాయి. శాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్, ప్రీ హై స్కూల్, హై స్కూల్, హై స్కూల్ ప్లస్‌లు విద్యా విధానంలో ప్రవేశిస్తాయి. ఈ విధానంలో ప్రస్తుతం ఉన్న హైస్కూళ్లు... హైస్కూల్ ప్లస్‌లుగా మారిపోతాయి. ఈ ప్లస్ స్కూళ్లలో ఇంటర్మీడియట్ కూడా ఉంటుంది. అంటే మూడవ తరగతి నుంచీ ఇంటర్మీడియట్ వరకూ మన ప్రభుత్వ పాఠశాలలు ఒకే చోట విద్యను బోధిస్తాయన్న మాట. ఎన్‌ఈపీలో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో చదువుకునే 3, 4, 5 తరగతులు చదువుతున్న విద్యార్థులను మూడు కిలోమీటర్ల లోపు ఉన్న అప్పర్ ప్రైమరీ లేదా హైస్కూల్‌లో చేర్చుతారు. దీనర్థం ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఎత్తివేస్తారని కాదు. ప్రైవేటు పాఠశాలల్లో ఉండే ఎల్‌కేజీ, యూకేజీల్లాగానే గవర్నమెంట్ ప్రైమరీ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ-1(పీపీ-1), ప్రీ ప్రైమరీ-2 (పీపీ-2) క్లాసులు ఏర్పాటు చేస్తారు. అలాగే ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ తరగతులు కూడా ఉంటాయి. ఈ పాఠశాలల్లో రెండవ తరగతి వరకూ చదువుకున్న తర్వాత పిల్లలను మూడు కిలోమీటర్ల లోపు ఉన్న హైస్కూల్‌లో చేర్చుకుంటారు. ఇందువల్ల పిల్లలకు అపరిమిత ప్రయోజనాలు చేకూరుతాయి. మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూళ్ళలో సర్దుబాటు చేయడం ద్వారా పిల్లలకు ఒక్కొక్క సబ్జెక్టుకు ఒక్కొక్క టీచర్ ఉంటారు. కాబట్టి, అక్కడ హైస్టాండర్డ్‌తో సబ్జెక్టు బోధించడానికి అవకాశం ఉంటుంది. ప్రైవేటు స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం చదివించడానికి ఏడెనిమిది మైళ్ల దూరంలో ఉన్న స్కూళ్లకు పంపిం చడంలో లేని ఇబ్బందులను మూడు కిలో మీటర్ల లోపలే... అన్ని హంగులతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపిం చడానికి బాధపడటం సరికాదేమో తల్లిదండ్రులు ఆలోచించాలి. పాఠశాలల సర్దుబాటు విషయంలో టీచర్లు కూడా అపోహాలను తొలగించుకోవాలి. వారి ఉద్యోగాలకు వచ్చే ముప్పు ఏమీ ఉండదు. కాంప్లెక్స్ లెవల్లో ఉపాధ్యాయులకు సర్దుబాటు, ఎన్‌ఈపీపై ప్రత్యక్ష తరగతులు అవసరం.

# పార్స్ ను బలోపేతం చేయడమే లక్ష్యం: నాగుల శ్రీనివాస్ యాదవ్...





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): సమ సమాజ నిర్మాతలు బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ల ఆలోచనా విధానంతో బహుజన రాజ్యాధికారం కొరకు పనిచేస్తున్న పార్స్ కమిటీలను బలోపేతం చేయడానికి విశేష అనుభవం ఉన్న నాగుల శ్రీనివాస్ యాదవ్ ను తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ గా నియమించడానికి సంతోషిస్తున్నామన్నారు స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. రాష్ట్రస్థాయిలో రాజకీయ అవగాహన ఉన్న 7 కులాలకు చెందినముఖ్యులతో పార్లమెంట్ / అసెంబ్లీ/ జిల్లా పరిషత్ జెడ్పీటీసీ, మండల పరిషత్, ఎంపీటీసీపరిధిలో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ పలు రంగాలలో పనిచేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా రాష్ట్రస్థాయి నుండి మండలస్థాయి వరకు నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయంతో అందరి సహకారంతోబహుజన రాజ్యాధికారాన్ని సాధిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.



## గుడివాడ పరిసర ప్రాంతాల్లో క్రీడల అభ్యున్నతికి కృషి






గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి 24 :ఎన్టీఆర్ స్టేడియం కమిటీ చేస్తున్న కృషి ఎనలేనిదని గుడివాడ తాసిల్దార్ ఆంజనేయులు కొనియాడారు. స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ పోటీలను ఆయన ప్రారంభించారు.స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్కూల్స్ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను ఇండోర్ స్టేడియం షటిల్ కోర్టులో ఆదివారం నిర్వహించారు. గుడివాడ తాసిల్దార్ ఆంజనేయులు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ లతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తాసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడల అభ్యున్నతికి ప్రత్యేక స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి ఏడాది పొడువునా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, స్టేడియం కమిటీ అందిస్తున్న సహకారాన్ని గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, స్టేడియం కమిటీ సభ్యులు బొగ్గవరపు తిరుపతయ్య, పట్టణంలోని పలు పాఠశాలలను చెందిన క్రీడాకారులు, కేడియం కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థపై కక్ష కట్టిన జగన్ మోహన్ రెడ్డి: మాజీమంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం టౌన్ : 24 జులై ప్రజాపాలన :ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యావ్యవస్థపై కక్ష కట్టాడు అని మాజీమంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పి.ఆర్.సి.పై విజయవాడలో జరిగిన ధర్నాలో టీచర్ల పాత్ర ప్రాధానమైనదని వారిపై కక్ష కట్టి రాష్ట్రంలో విద్యావిధానాన్నే సర్వనాశనం చేస్తున్నాడు. భవిష్యత్తులో విద్యార్థులను బాలకార్మికుల మార్చే కుట్రలో భాగంగా స్కూల్స్‌ను హైస్కూల్స్‌లో విలీనం చేసి స్థానికంగా ఉన్న పిల్లలకు చదువును దూరం చేసే కుట్ర చేస్తున్నారు. టీచర్ల మీద ద్వేషంతో వారికై బ్రాందిషాపుల వద్ద డ్యూటీలు, బాత్రుంల వద్ద నిలబడి ఫోటోలు ఇలా వారిని కించపరుస్తూ అడుగడుగునా అవమానలకు గురిచేస్తున్నాడు. మరోపక్క పాఠశాలల విలీనంతో మిగిలిపోతున్న టీచర్లను చూపిస్తూ నూతన డిఎస్సీ లేకుండా చేస్తున్నాడు. డీ.ఎస్.సి. నమ్ముకుని వేలాది మంది నిరుద్యోగుల కోచింగ్ సెంటర్లలో రాత్రిపగళ్ళు కష్టపడుతున్నారు. వీరి భవిష్యత్తు అందకారంగా మారిపోతుంది. ఉదాహరణకు మచిలీపట్నంలో చిన్నాపురంలోని యానాది కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మూసేసి హైస్కూల్‌లోకి కలిపేస్తే ఇక్కడ ఉన్న 4, 5 సంవత్సరాల పిల్లలు అంతదూరం ఉన్న హైస్కూల్ కి వెళ్ళి విద్యనభ్యసించగలరా ? అదే విధంగా గుండుపాలెంలోని పల్లెపాలెంలోని పాఠశాలను హైస్కూల్‌లో విలీనం చేశారు. ఇలా బందరులో 13 పాఠశాలలను విలీనం పేరూతో మూసేశారు. ఇప్పుడు ఆ పిల్లలు అంతదూరం వెళ్ళి చదువుకోలేక బాలకార్మికులుగా మారిపోవాల్సిందే కదా. ఇప్పటికే డిగ్రీలు, పీజీలు చేసిన వారిని వాలెంటీర్ ఉద్యోగం అని వారిని నీ కాళ్ళదగ్గర పడేసుకున్నావు, ఇప్పుడు పిల్లలకు చదువు లేకుండా చేసి మరో తరాన్ని బానిసలుగా మార్చేందుకు కుట్ర చేస్తున్నావు దీన్ని ముక్తంకంఠంతో ఖండిస్తున్నాం. పాఠశాలలు విలీనం చేసే ఆలోచన ఈ ముఖ్యమంత్రికి ఉన్నప్పుడు ఆరువేల కోట్లు ఖర్చుచేసి ఎందుకు నాడు నేడు అనే కార్యక్రమంతో ప్రజాధనం వృధాచేస్తున్నారు. కాంట్రాక్టుల పేరుతో ఆ డబ్బును దొబ్బేసి, మరోపక్క ఆ పాఠశాలలను విలీనం పేరుతో మూసేసి, ఆ పాఠశాల స్థలాలను అమ్మేసుకోవాలనే దురాలోచన స్పష్టమవుతోంది. రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి ఆగమ్యగోచరంగా గతంలో రాష్ట్ర 10వ తరగతి పాస్ పర్సెంటేజ్ 94% శాతం వుండేది కానీ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత చరిత్రలో ఎప్పుడు లేని స్థాయికి దిగజార్చడు కేవలం 64%కు ఉత్తీర్ణతను పడేశాడు. గతంలో ఉన్న పాఠశాలలే, గతంలో ఉన్న టీచర్లే కానీ ఉత్తీర్ణత మాత్రం గతంలో లాగా రాలేదు అంటేనే అర్థమవుతుంది ఈ ముఖ్యమంత్రికి విద్యపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో. అమ్మవడి అని గొప్పలు చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి ఈ సంవత్సరం ఎంతమందికి అమ్మవడి వేశాడు, ఇంకా ఎంతమందికి అమ్మవడి వేయాలో చర్చకు సిద్ధమా. ఇప్పటికీ అమ్మవడి వేయకుండా 50% మందిని వేధిస్తున్నాడు, కరెంటు బిల్లు పేరుతో అమ్మవడిని కూడా రద్దు చేస్తున్నాడు, ఎవరికీ ఎప్పుడు అమ్మవడి కట్ చేస్తారో వారికే తెలీని పరిస్థితి. ఇక జగన్ మావయ్య అని చెప్పించుకుంటూ ఆర్భాటాలు చేస్తున్న ఈ ముఖ్యమంత్రి కనీసం విద్యా సంవత్సరం మొదలై ఇన్ని రోజులు గడుస్తున్న పేద విద్యార్థులకు యూనిఫాం లేదు, బుక్స్ లేవు ఏచదువుకుంటారు, ఏం వేసుకుని స్కూల్‌కు వెళ్ళతారు జగన్ మోహన్ రెడ్డి అని సూటిగా ప్రశ్నిస్తున్నా. పిల్లల జీవితాలను నాశనం చేసే 117 జీ.వో. వెంటనే రద్దు చేయాలి, జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న విద్యావిధానాన్ని రద్దుచేసి గతంలో లాగే స్కూల్ నడపాలని డిమాండ్ చేస్తున్నాం మన్నారు. అంతేకాదు రాష్ట్రంలో వర్షాలు వరదలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే బుద్దున్న ఏ ముఖ్యమంత్రి అయినా తక్షణమే వారిని ఆదుకునేందుకు ప్రయత్నిస్తారు. కానీ మన ముఖ్యమంత్రి మాత్రం పార్టీ మీటింగ్‌లు పెట్టి వచ్చే ఎన్నికలలో 175 సీట్లు ఎలా గెలవలా అని సమావేశాలు నిర్వహిస్తున్నాడు. నీరో చక్రవర్తిలా రోమ్ నగరం తగలవడుతుంటే ఫిడేల్ వాయిస్తున్నట్లు జగన్ మోహన్ రెడ్డి కూడా ప్రజలు బురదలో పడి ఇబ్బందులు పడుతుంటే ఈయన గాల్లో తిరిగి పార్టీ మీటింగ్ పెట్టి ప్రతివక్షాలను ఏవిధంగా అణచివేయాలి, ఎన్నికల్లో ఎలా గెలవాలని ఆలోచిస్తున్నాడు. కనీసం నష్టపరిహారం కోసమైన కేంద్రానికి ఎన్యూమరేషన్ చేసి పంట నష్టం అంచనా వేసి పంపకపోవడం శోచనీయం. ఎప్పుడు అప్పులకోసం, ఆస్థుల తాకట్టు పెట్టడం కోసం ఉండే ఆలోచనల్లో ఒకశాతమైన ఈ పేద ప్రజల గురించి ఆలోచిస్తే ప్రజలకు ఇన్ని సమస్యలు ఉండేవి కావని కొల్లు రవీంద్ర ఘాటు విమర్శించారు. మచిలీపట్నంలో డిడ్కో జిం3 ఇళ్ళవిషయంలో ఈ ప్రభుత్వం, స్థానిక వైసిపి నాయకులు కుట్రలు చేస్తున్నారు. గతంలో మేము 1850 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేస్తే ఇప్పుడు వైసిపి నాయకులు కుట్రచేసి వారికి ఆ ఇళ్ళను ఇవ్వకుండా వారి అనుయాయులకు ఇచ్చుకునేందుకు, లేదా అమ్ముకునేందుకు కమీషన్ల కోసం కక్కుర్తితో నిజమైన లబ్ధిదారులకు మోసం చేస్తున్నారు. పార్టీలు చూడం, ప్రాంతాలు చూడం, కులం చూడం అని చెప్పే జగన్ మోహన్ రెడ్డి ఎందుకు ఇప్పుడు నిజమైన లబ్ధిదారులను తొలగించి వారి పార్టీ వారికి ఇల్లు ఇచ్చుకుంటున్నాడు. రాష్ట్రంలో టాక్స్‌లు వైసిపి వారితో మాత్రమే కట్టించుకుంటున్నారా లేదు కదా ప్రజలందరితో టాక్స్‌లు కట్టించుకుని ఇప్పుడు పథకాలు పంపకాలలో మాత్రం వైసిపి వారికి మాత్రమే అంటున్నారు దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికారులకు ఒక్కటే చెబుతున్నాం. ఈ వైసిపి నాయకులకు మీరు తలొగ్గి లబ్ధిదారులకు అన్యాయం చేస్తే చట్టపరంగా, న్యాయపరంగా మీరు కోర్టులో దోషులుగా నిల్చోవాల్సి వస్తుంది. అయ్యన్న పాత్రుడు ఇంటి ప్రహరీ గోడను కూడా అధికారులు అత్యుత్సహంతో పగలకొట్టి ఇప్పుడు దోషులుగా కోర్టులు చుట్టు తిరుగుతున్నారు. మీరు కూడా టిడ్కో ఇళ్ళ విషయంలో రాజకీయాలు చేస్తే వారు కట్టిన డి.డి.లు ప్రభుత్వ మంజూరు పత్రాలతో కోర్టులలో మిమ్మల్ని దోషులుగా నిలబెడతాం అప్పుడు ఉద్యోగాలు పోయి రోడ్డున పడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైన వైసిపి నాయకుల మాయలోంచి బయటకు వచ్చి నిజమైన పేద ప్రజలు, లబ్ధిదారులకు న్యాయం చేయాల్సిందిగా కోరుచున్నామని మాజీమంత్రి కొల్లు రవీంద్ర హితవు పలికారు.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ స్వర్గీయ అడపా బాబ్జి జయంతి వేడుకలు






గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి 24:,బాబ్జీ అభిమానులు, మిత్రబృందం అధ్వర్యంలో ఉన్నవారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. బాబ్జి స్మారకార్థం నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అభిమానులు పేర్కొన్నారు. స్వర్గీయ అడపా బాబ్జి జయంతి వేడుకల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన వైద్య శిబిరంలో భాగంగా, చేసిన నేత్ర వైద్య పరీక్షల్లో, నేత్ర సమస్యలు ఉన్నవారికి నేడు గుడివాడ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.ప్రజా నాయకుడు బాబ్జి స్మారక,ప్రజా హిత కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని ఈ సందర్భంగా బాబ్జి అభిమాన సంఘాల నాయకులు, మిత్ర బృందం సభ్యులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బాబ్జి అభిమాన సంఘాల నాయకులు అడపా జగదీష్ (పండు),వైయస్ఆర్ సీపీ నాయకులు దండమూడి శేషగిరిరావు (గిరి బాబాయ్)., మచిలీపట్నం సి.ఐ రామకృష్ణ,బాబ్జి కుటుంబ సభ్యులు, అభిమానులు గరుడ కంటి వైద్య శాల వైద్యులు, పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గ్రంధి

భీమవరం, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజారోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు రూ. 9 లక్షల 97 వేల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ ఆస్పత్రులలో ఉచిత వైద్యాన్ని సుమారు 2 వేల 500 పైగా వ్యాధులకు అందించే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని మన రాష్ట్రంలోని కార్పొరేట్ ఆస్పత్రులతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రులలో కూడా రోగులు ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలోకి రాని వ్యాధులకు సైతం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, బిసి సంఘాల జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొప్పర్తి వీరరాఘవులు, పేరిచర్ల సత్యనారాయణరాజు, కందికట్ల ఎడ్వర్డ్, నల్లం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారా పట్టివేత..



మచిలీపట్నం టౌన్: 24 జులై ప్రజాపాలన : కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ సమాచారంతో మచిలీపట్నం డి.ఎస్.పి మాసూం భాష , మచిలీపట్నం టౌన్ సిఐ కొండయ్య పర్యవేక్షణలో మచిలీపట్నం ఎస్ ఐ నాగరాజు , ఎస్ బి ఎస్ ఐ కిషోర్ ఆధ్వర్యంలో మచిలీపట్నం టౌన్ రైల్వే స్టేషన్ దగ్గర్లో సారా తయారీ స్థావరంపై ఆకస్మిక దాడి నిర్వహించి సారా తయారు చేస్తున్న పెడనకు చెందిన పిండి వాసు, మచిలీపట్నం ఆదర్శనగర్ కు చెందిన పేరే శివ, పట్టుకొని వారి వద్ద నుండి 50 లీటర్లు సారా, సారా తయారు చేయడానికి ఉపయోగిం చే బట్టి సామాన్లు స్వాధీన పరుచుకుని 1000 లీటర్లు వాష్ ధ్వంసం చేయడం జరిగింది, ఎస్ బీ ఐ ఏ ఎస్ ఐ అడపా వెంకటేశ్వరరావు, ఎస్ బి హెచ్ సి జనార్ధన్ పి సి రహీం తదితరులు పాల్గన్నారు.

## రంగారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు



నేలకొండపల్లి,ప్రజాపాలన ప్రతినిధి:ఆచార్లగూడెం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పులిమి రంగారెడ్డి గుండెపోటుతో మరణించారు అలాగే పాలకుర్తి నరసయ్య మరణించారు.వీరి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పాలేరు నియోజకవర్గ సేవాదళం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,కొరట్లగూడెం ఎంపిటిసి రేవూరి వాసవి, ఈ కార్యక్రమంలోనేలకొండపల్లి మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డె జగన్,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,ఆచర్లగూడెం గ్రామ ఉప సర్పంచ్ మాగం సైదులు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు చిత్తా సైదిరెడ్డి, దేవరపల్లి భాస్కర్ రెడ్డి,మాగం వెంకట్,మారుతి కన్నయ్య, మారుతి నాగరాజు,మారుతి జానకి రాములు,తదితరులు పాల్గొన్నారు...

## అంగరంగ వైభవంగా తీజ్ సంబరాలు..



పాలేరు జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా(చిన్నతండా) లో ఆదివారం తీజ్ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఏడాది నిర్వహించే తీజ్ లో వందల మంది గిరిజనులు పాల్గొన్నారు. నానబెట్టిన విత్తనాల మొలకలను యువతులు ఎత్తుకుని పూజలు నిర్వహించారు. వర్షాలు పడాలని, పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆటా, పాటలతో సందడి చేశారు. పవర్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జీఎస్టీ సూపరిండెంట్ జగన్నాయక్, రైల్వే మెటీరియల్ సూపరిండెంట్ శ్రీకాంత్, రైల్వే పోలీస్ అధికారి సురేందర్, ధీరవత్ కోటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ తేజావత్ అనిత, ఎంపీటీసీ అరుణ. కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గిరిజన సంఘం నాయకులు పాల్తియా శ్రీనివాసరావు, పాల్తియ రాజా తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9866027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొల్లబాబూరావు | తల్లాడ | 9848236015 |


# మధిరలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మధిర రూరల్ జులై 24 ప్రజా పాలన ప్రతినిధి తెలంగాణరాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆదివారం మధిర పట్టణంలో జడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ నాయకులు ముందుగా పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం 10వ వార్డు నందు మున్సిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పాల్గొని మొక్కలు నాటారు. పదో వార్డులో మల్లాది వాసు ఆధ్వర్యంలో చిత్ర కారులు గీసిన కేటీఆర్ చిత్రపటాన్ని పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నందు పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు అక్కడ నుండి ప్రభుత్వ హాస్పిటల్ కు చేరుకొని చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంచారు. అనంతరం టివిఎం హైస్కూల్ ఆవరణలో పార్టీ యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ కూన నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ క్రింద తలసేమియా బాధితులకు అండగా ఉండేందుకు నిర్వహించిన రక్తదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అదేవిధంగా డాక్టర్ వసంతమ్మ మానసిక వికలాంగుల సేవా సదనంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత టిఆర్ఎస్ జిల్లా నాయకులు కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతులు ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కనుమూరు వెంకటేశ్వరరావు అరిగే శ్రీనివాసరావు సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్ టిఆర్ఎస్ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇన్చార్జి తాళ్లూరి హరీష్ బాబు వంకాయలపాటి నాగేశ్వరరావు అబ్బూరి రామన్ ఎర్రగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన కార్పొరేటర్ యుగంధర్ రెడ్డి



మేడిపల్లి, జూలై24 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని పీర్జాదిగూడ నగరపాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్లో మొక్కలు నాటారు. అనంతరం మాతృ అభయ అనాధాశ్రమంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా అభయ హెల్త్ ట్రస్ట్ హాస్పిటల్లో రోగులకు పండ్లు ,బ్రెడ్లు పంపిణీ చేశారు. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పీర్జాదిగూడ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మరియు కేటీఆర్ ఆరోగ్యంగా తొందరగా కోలుకొని ప్రజాసేవలో పాల్గొనాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి ,ఆదిత్య మోహన్, మహేష్, శ్యామ్ సుందర్ గుప్తా ,అంజిరెడ్డి, ధనుంజయ గుప్తా, హనుమంత్ రెడ్డి, రాజేందర్,నరసింహ, రవి, శేఖర్ ,రాధిక, జయశ్రీ పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు పెంచాలి

**లైన్స్ క్లబ్ చైర్మన్ కౌన్సిలర్ మల్లాది వాసు**



మధిర జులై 24 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిది మరియు పది వార్డుల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పెంచాలని లైన్స్ క్లబ్ చైర్మన్ ఆవార్డు కౌన్సిలర్ మల్లాది వాసు కోరారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని స్మైల్ ఏ గిఫ్ట్ క్రింద ఆదివారం వార్డుల్లో హరితహారం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మల్లాది వాసు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో జిల్లాలోనే మధిర తొమ్మిది మరియు పది వార్డులు ఆదర్శంగా నిలిచే విధంగా ప్రతి ఒక్కరూ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డులో ఉన్న స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవా సంస్థలు ఈ బాధ్యత తీసుకొని ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ప్రభుత్వ నుండి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని మల్లాది వాసు పేర్కొన్నారు. 9 మరియు 10 వార్డుల్లో నాటిన మొక్కలను కలియక వాకర్స్ క్లబ్ చైర్మన్ ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కలియక వాకర్స్ క్లబ్ సభ్యులు బాధ్యత తీసుకొని మొక్కలను సంరక్షించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమ్య నారాయణ టీవీ రెడ్డి డోకుపర్తి సత్యంబాబు మీసేవ శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండలాన్ని రెండు మండలాలుగా చేస్తాం: ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం చాలా పెద్దది జగన్నాథపుర్ మొదలుకొని సింగర్రావుపేట గ్రామం వరకు సుమారు 30 కిలోమీటర్ల పొడవుతో కూడుకున్న పెద్ద మండలం గా ఉందని,రాయికల్ పట్టణంలో ఆదివారం ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా: కే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత నాలుగైదు సంవత్సరాలలో రాయికల్ పట్టణం చాలా అభివృద్ధి చెందిందని 12 కోట్ల రూ.ల విలువగల అభివృద్ధి పనులు చేశామని దాంట్లో భాగంగా 11 కోట్ల రూ.ల తోసి.సి రోడ్లు, 6.50 కోట్ల రూ.ల టెండర్లు ఖరారైనవని,పట్టణంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేశామని 1కోటి 50 లక్షల రూ.లతో పెద్ద చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా,80 లక్షల రూ.లతో మరో స్మశాన వాటిక ఏర్పాటుచేస్తున్నామని ఇప్పటికే మౌలిక వసతులు మెరుగుపడ్డాయని ఆయన తెలిపారు.రాయికల్ మండలాన్ని రెండు మండలాలుగా చేయాలన్న డిమాండ్ తో కూడిన ప్రతిపాదనలు వచ్చాయన్నారు,దానికి అనుగుణంగా పరిశీలించి సమీక్ష చేస్తే వడ్డె లింగాపూర్ గ్రామానికి రెవెన్యూ స్థలం లేదని పక్కనే ఉన్న భూపతిపూర్ గ్రామానికి రెవెన్యూ స్థలం ఉన్నది,ఈ విషయంపై ప్రజల అభిప్రాయాలు, భిన్నభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అందరిని ఏక అభిప్రాయానికి తీసుకువచ్చి వడ్డె లింగాపూర్,భూపతిపూర్ గ్రామాల కలయికతో తప్పకుండా నూతన మండలం గా ఏర్పాటు చేస్తామని నూతనంగా ఏర్పాటు చేసే మండలాలు 7ఎంపీటీసీ స్థానాలు ఖచ్చితంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ పద్ధతిలో నూతన మండలాలను చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,రాయికల్ ఎం.పీ.పీ సంధ్యారాణి, జెడ్.పి.టి.సి అశ్విని జాదవ్ టి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ వారికి అభినందనలు తెలిపిన కా జీపురం గ్రామస్తులు

మధిర జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఆదివారం నాడుకాజీ పురం లో విద్యుత్ స్తంభం పై సర్వీస్ వైర్ లకు సంబంధించిన జి ఐ వైరు ఫేస్ కి తాకడం డం వల్ల విద్యుత్ సరఫరా అయ్యి ప్రమాదకరంగా మారడంతో సీనియర్ లైన్ స్పెక్టర్ పరిమి సత్యనారాయణ ఆధ్వర్యంలో లో విద్యుత్ శాఖ సిబ్బంది తక్షణం స్టే వైర్ ని తొలగించి సర్వీస్ వైర్ లకు సంబంధించిన జి ఐ సరైన క్రమంలో కట్టేసి , పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి ,పెద్ద ఎత్తున సంభవించే ప్రమాదం నివారించడం జరిగినదని మధిర రూరల్ సెక్షన్ ఏ ఈ నాగేశ్వరావు విద్యుత్ శాఖ వారికి వెంటనే స్పందించి పవర్ ఇచ్చినందుకు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## హాజిపుర ప్రజల అవస్థలు 2వ వార్డులోని రోడ్లన్నీ బురదమయం




కోరుట్ల, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలోని 2వ వార్డ్ హాజీపురాలో గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్డులు చాలా చెడిపోయయి గుంతలు గుంతలుగా మారాయి. ముఖ్యంగా ఈ రోడ్డుపై నుండి మూడు కలోనిల ప్రజలు వెళ్తుంటారు. ఈ కాలనీ ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బదికి గురైతున్నారని,పిల్లలు బడికి వెళ్లాలంటే ఇదే దారి గుండ వెళ్ళాలని కాలనీ వాసులు వాపోయారు. ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కౌన్సిలర్ పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు మరమ్మతులు చేయించాలని ఎం.డి.ముజ్జు కాంగ్రెస్ పార్టీ 2వ వార్డ్ ఇంచార్జ్ ,ఎం.డి ఫసి, షైక్ అహ్మద్, ఖలీల్, షైక్ హమీద్, ఐయూబ్, మతీన్, అబ్దుల్ మొయిజ్, ఆఫ్రోజ్,అబ్దుల్లా, ప్యారే జని, వార్డ్ ప్రజలు తెలిపారు.

## 2వ డివిజన్లో ఘనంగా బోనాల ఉత్సవాలు



మేడిపల్లి, జూలై24 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో డివిజన్లో బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డివిజన్లోని కాకతీయ నగర్, పంచవటి కాలనీలో నెలకొన్న అమ్మవారి ఆలయాలను కార్పొరేటర్ సుభాష్ నాయక్ తో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, తెరాస నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి సందర్శించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెరాస అధ్యక్షులు పి. బాలరాజ్, కార్యదర్శి, వి. శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్, సురేందర్ రెడ్డి, తెరాస సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, శంకర చారీ, రాజన్న నాయక్, విమల బాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు.


## యూరియా మాయం ఆవాస్తం: ఇన్స్పెక్టర్ ఏ శంకర్..



పాలేరు జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధి లోని రాజేశ్వరపురం సోసైటీ లో యూరియా మాయమైన్నట్లు వచ్చిన ఆరోపణలలో వాస్తవం లేదని విచారణాధికారి ఏ.శంకర్ తెలిపారు.సోసైటీ ఉపాధ్యాక్షుడు అడపాల రవీందర్ సోసైటీలో 118 యూరియా బస్తాలు మాయమైన్నట్లు డీసీవో కు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. స్పందించిన డీసీవో సీనియర్ ఇన్స్పెక్టర్ ఏ.శంకర్ ను విచారణ కు ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం సొసైటీ లో విచారణ చేపట్టారు. రికార్డులను పరిశీలించారు. గోడౌన్లో స్టాక్ ను తనిఖీ చేశారు. ఏప్రిల్ 1. 2022 నుంచి 23 జూలై 2022 వరకు సోసైటీ కి మొత్తం 6474 యూరియా బస్తాలు వచ్చాయి. అందులో 5588 బస్తాలు రైతులకు విక్రయాలు ఎ నిర్వహించగా. ప్రస్తుతం రికార్డుల ప్రకారం 886 బస్తాలు గౌడోన్లో నిల్వ ఉన్నట్లు నిర్ధారించారు. ఎరువుల మాయం అవాస్తమని పేర్కొన్నారు. తన నివేదిక ను డీసీవో కు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో యం.వీరబాబు, సోసైటీ డైరెక్టర్ లు దండా రంగయ్య, పుసులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## ఎలుగందులలో దినచర్య



**బిఎన్. రాములు**
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ ఛైర్మన్

విద్యార్థులు ఎవరి ప్లేటు వారు కడుక్కొని వారి సందుగుపెట్టె పక్కన పెట్టుకున్నారు. పుస్తకాలు సర్దుకున్నారు. కొందరు నోటుబుక్కులు తీసుకున్నారు. కొందరు పుస్తకాలు చదివే ప్రయత్నం చేస్తున్నారు.

స్కూలునుండి బెల్లు వినపడగానే పుస్తకాలు తీసుకొని బయటరే నడిచారు. ఉదయం తొమ్మిది కావస్తున్నది.

**హాస్టల్‌కు కూరగాయలు:**

హాస్టల్లో ఫుడ్ లీడర్, హెల్త్ లీడర్, హాస్టల్ లీడర్ అంటూ కమిటీలు ఉంటాయి. లక్ష్మీపతి పదో తరగతి చదువుతున్నాడు. ఫుడ్ లీడర్‌గా పనిచేస్తున్నాడు.

"ఇవాళ ఏం కూరగాయలు తెస్తున్నరు సార్!" అడిగాడు లక్ష్మీపతి.

లక్ష్మీపతి, నేను హాస్టల్ వార్డెన్‌గా చేరేనాటికే పదవ తరగతి చదువుతున్నాడు. ఇంకా కొద్దిరోజులైతే పదో తరగతి పరీక్షలు రాసి వెళ్లిపోతాడు. అందువల్ల అందరి విద్యార్థుల్లా కాకుండా, లోకల్ కాలేజి విద్యార్థుల మద్దతుతో కాస్త గట్టిగా మాట్లాడుతుంటాడు. డిమాండ్ చేస్తుంటాడు.

"ఏం తెమ్మంటవ్? కూరగాయలు ఏం వచ్చినయో అక్కడదాకా వస్తవా! దా! మరి!" అని అడిగాను.

కూరగాయలు ఎలుగందుల కిల్లావైపు బస్సు స్టాపు సమీపంలో పెడుతుంటారు. అక్కడే ప్రైమరీ స్కూలు.

హైస్కూలు కరీంనగర్, వేములవాడ రహదారి పక్కన ఉంటుంది.

"నేను రాను సార్ స్కూలుకు లేటవుతది. వంకాయలు మాత్రం వద్దు సార్!" అన్నాడు లక్ష్మీపతి.

"ఐదు నిమిషాల పని. దా!" అంటూ వెంటతీసుకొని కామాటి శంకర్‌ను తీసుకొని హాస్టల్ నుండి కూరగాయలకోసం బయలుదేరాను.

తోవలో ఇబ్రహీం నమస్కారం సార్ అంటూ పలకరించాడు.

ఇబ్రహీం చాలా మంచివాడు. పొద్దున్నే లేస్తాడు. ఊరి రాజకీయాల్లో యువతరం చొరవ ఉండాలని, అన్ని విషయాలు తెలుసుకుంటాడు. పట్టించుకుంటాడు. మాట్లాడుతుంటాడు. సలహాలు ఇస్తుంటాడు. హెచ్చరికలు చేస్తుంటాడు. ముందు గదిలో కుర్చీ వేసుకొని వచ్చిపోయేవారిని అందరిని పలకరించడం ఆయన దినచర్య. ఆయనకు పెద్ద పొలం ఉంది. శతాబ్దాలనాడు కట్టిన రాతి బావి, ఆయన పొలంలో ఉంది. ఆ బావిలో రెండు బోర్లు వేయించాడు. ఆ బావి నాగన్నగారి బావిగా చరిత్ర ప్రసిద్ధం. ఇబ్రహీం సాధారణంగా ఇంట్లోంచి బయటకు రాడు. బయటకి రావడం అంటే ఏదన్న పనిమీదనో, కరీంనగర్ పోవడానికో, ఎప్పుడూ ఆయనకు ఎవరో ఇద్దరు తోడుండాలి. వచ్చిపోయేవారిని పిలిచి పలకరిస్తాడు. చాయ్ వంటి మర్యాదలు చేస్తాడు. అందుకు హాస్టల్ విద్యార్థులను ఒకరిద్దరిని పిలుచుకుంటాడు. వెదిరకు చెందిన వెంకటస్వామి విద్యార్థి, మరో విద్యార్థి ఎప్పుడూ అక్కడే కనపడుతుంటారు. వాళ్ళకు చాయ్‌లు, టిఫిన్‌లు ఇస్తూ, ఆ పని, ఈ పని చెప్తుంటాడు. మర్యాదలకేమి కొదువ లేదు. నన్ను కూడా చాయ్‌కు ఆహ్వానిస్తుంటాడు. లోకువైపోతామని నేను ఎప్పుడూ అక్కడ ఆగను. అలా బయట నిలబడి మాట్లాడి ముందుకు కదులుతుంటాను.

"అంతా మంచిదేనా సార్" విద్యార్థులందరు ఆరోగ్యంగా ఉన్నరా? చలికి కప్పుకోడానికి దుప్పట్లు సరిగ్గా ఉన్నాయా? ఎవరికైనా జ్వరం వచ్చిందా సార్? అంటూ పరామర్శించాడు.

నా వెంట ఉన్న లక్ష్మీపతి "అందరం బాగున్నం సార్!. కూరగాయలకు పోతున్నం సార్!" అంటూ ముందుకు కదిలాడు.

"మంచిది" అని ఇబ్రహీం అనకుండా ఎవరూ ఆయన ముందునుంచి వెళ్లిపోవడానికి వీలు లేదు.

అలా మంచిది అన్న తర్వాత ముగ్గురం కలిసి ముందుకు కదిలాము. మెయిన్ రోడ్డు నుండి ఎడమపక్క తిరిగి కిల్లా వైపు నడిచాము. తాజా కూరగాయలతో రండి సార్ రండి అంటూ కూరగాయల వాళ్లు ఆహ్వానించారు. మేము ఎక్కువ కూరగాయలు కొంటామని కూరగాయలు అమ్మేవాళ్లందరికి మేమంటే అపారమైన గౌరవం. ఎలుగందుల నుండి చుట్టుపక్కల కొన్ని పల్లెలనుండి గంపలతో కూరగాయలు తెచ్చి గోనెతట్టుమీద పోసి ఎలుగందుల ఖిలా సమీపంలో బస్టాండు వద్ద కూరగాయలు అమ్ముతుంటారు మహిళలు. కొన్ని కూరగాయలు, కొత్తిమీర, మెంతి, పచ్చిమిరపకాయలు తీసుకున్నాము.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## రాయికల్ మండలంలోని ఒడ్డె లింగాపూర్ గ్రామాన్ని మండలం గా ప్రకటించాలి



రాయికల్, జూలై 24(ప్రజా పాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఒడ్డె లింగాపూర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని గ్రామస్తులు శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితక్క ఇంతకుముందు ఎంపీగా ఉన్న సమయంలో బోర్నపెల్లి లోని బ్రిడ్జి మరియు రామాలయం ఓపెనింగ్ కు వచ్చినప్పుడు వడ్డే లింగాపూర్ గ్రామాన్ని మండలం గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు అలాగే సీఎం కేసీఆర్ గారు నిజామాబాద్ లో జరిగిన సభలో స్వయంగా ఒడ్డె లింగాపూర్ గ్రామాన్ని మండలం గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు కానీ నిన్న ప్రకటించిన కొత్త మండలాలలో ఒడ్డె లింగాపూర్ గ్రామం లేకపోవడం గ్రామస్తులు నిరాశకు గురి చేసింది దీని పర్యవసానంగా గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామాల వారు అందరు కలిసి శాంతియుతంగా నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ విషయంపై గ్రామస్తులు అందరూ కలిసి మాట్లాడుతూ ఎలాగైనా సరే జగిత్యాల శాసనసభ సభ్యులు ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.

## కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం నిర్వహించిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి



జగిత్యాల, జులై 24 ( ప్రజాపాలన ప్రతినిధి): టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల ప్రధాన ఆసుపత్రి లో శ్రీ సత్య సాయి నిత్య అన్నదాన ట్రస్ట్ లో అన్నదాన కార్యక్రమం జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, జిల్లా కౌన్సిలర్ల ఫోరం అద్యక్షులు పంబాలరాము, నాయకులు, కార్యకర్తలు మరియు సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కోరుట్ల, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా ఆదివారం కోరుట్ల పట్టణంలోని 16వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక మొక్కలు నాటి, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు .అనంతరం బలిజ పద్మ రాజారెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ నిండు నూరేళ్లు ఆరు రాయరోగ్యాలతో ఉండాలని, రాష్ట్రాన్ని ఐటి రంగంలో మరింత తీసుకెళ్లాలని కోరారు. కేటీఆర్ కాలుకు తగిలిన గాయం తొందరగా తగ్గి కోలుకోవాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి యాటం కృష్ణంరాజు, టిఆర్ఎస్ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు సామల వేణుగోపాల్, చిట్యాల కరుణాకర్, టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బలిజ శివకుమార్, నాయకులు పసుల చిన్నయ్య, గోరుమంతుల సత్తయ్య కంబ ఆనంద్, చిట్యాల సాయికుమార్, మైస రాజేష్, చిట్యాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకోసం దుస్తులు సేకరణ



మధిర జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ¯ పరిధి ఆదివారం సాయంత్రం మున్సిపాలిటీ పరిధి లో ఉన్న ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్య నిర్వహిస్తూన్న మహాత్మాగాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంక్ కు పలువురు దయార్ద్ర హృదయులు భద్రాచలం ఏరియా గిరిజన ప్రాంతం వరద బాధితులకుసహాయార్థం వివిధ దాతలు స్వచందంగా ముందుకు వచ్చి తమ వద్ద ఉన్న అదనపు క్లాత్ బ్యాంక్ కు లంకా కొండయ్య బృందంనకు అందజేసినారు. ఇలా పాత బట్టలు వితరణ చేసిన దాతలు మధిర బ్రాహ్మణ సంఘం సభ్యులు సిరిపురం పురోహితులు శ్రీ అవ దానుల రామకృష్ణ శాస్త్రీ బనిగండ్లపాడు హెచ్ఇఒ శ్రీ వి సదాశివరావు ప్రముఖ ఆర్య వైశ్య కుటుంబీకులు వ్యాపారస్తులు శ్రీ రాయపూడి నాగభూషణం గారు, క్లాత్ మర్చంట్ వేముల శ్రీనివాస్, %=ూ% ఏజెంట్ శ్రీ వీరభద్రం కమ్మ జన సంఘ%శీ% సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ ములకలపల్లి మోహన్ రావు పోస్టల్ డిపార్ట్ మెంట్ ఎర్రుపాలెం యస్కె షంషుద్దీన్ చలువాది నాగభూషణ%శీ% గోపాలకృష్ణ ఇంకా అనేక మంది దాతలు వితరణ చేయగా ఈ బట్టలను కొండయ్య బృందం వరద బాధితులకు పంపించ నున్నట్లు కొండయ్య వివరించారు. నా సేవలు గుర్తించి పాత బట్టలు వితరణ చేసిన ప్రతిదాతకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు కొండయ్య వివరించారు.

## పీర్జాదిగూడ కార్పొరేషన్లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు



మేడిపల్లి, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోనాల పండుగను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి ఆలయాలకు చేరుకొని బోనాల సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. బోనాల పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రాంతి కాలనీ శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ఆశీర్వాదాలు తీసుకున్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు అనంత రెడ్డి, సుభాష్ నాయక్. బోనాల పండుగ సందర్భంగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సతీసమేతంగా శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని బోనం మరియు ఓడి బియ్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కాలనీ వాసులు,మహిళలు, నాయకులు పాల్గొని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## యాకూబ్ పాషా ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు..




తల్లాడ, జులై 25 (ప్రజాపాలన న్యూస్): లితల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఆదివారం చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. యాకుబ్ పాషా, మైమూద్ పాషా ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కేటీఆర్ పిలుపుమేరకు అన్నారుగూడెం బస్టాండ్ లో ఉన్న యాచకులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య మాట్లాడుతూ చిన్నారుల మధ్య కేటీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిన్ని శీను, గోవిందు సురేష్, పులి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లి.కావలి కాజమ్మకు నివాళి



నవాడుపేట,ప్రజాపాలన ప్రతినిధి: తంగడపల్లి.కావలి కాజమ్మ అకాల మరణ అనంతరం23.07.2022. శనివారం శ్రద్ధాంజలి ఘటిస్తూ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మాజీ ఎంపీపీ ప్రస్తుత సింగిల్ విం డో చైర్మన్ టిఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ నరసింహులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్న ఆపదలో ఉన్న ఎవరికి కష్టమొచ్చిన అందరి మన్ననలు పొందే నాయకుడు ఇలాంటి పరిస్థితులు ఎవరికి ఎదురైనా నేనున్నానంటూ ముందుకు వచ్చే నాయకుడు మా అన్న ఇటి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సర్పంచ్ మంచికటి రఘు గుప్తా ఎస్టీ సెల్ అధ్యక్షుడు సేవలాల్ మహారాజ్ మండల సంయుక్త కార్యదర్శి డప్పు బాలకిష్టయ్య కామారం మాజీ సర్పంచ్,,,,,, కోట్ల గోపాల్ సార యాదయ్య యూత్ ప్రెసిడెంటు తంగడపల్లి నరేష్ కావలి ఆంజనేయులు కావలి రమేష్ కావాలి గోపాల్ ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## బోనాల పండగ సందర్బంగా కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి తలసాని...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా ఆదివారం అమీర్ పేట్ డివిజన్ లోని కనకదుర్గమ్మ అమ్మవారిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, ఈ ఓ ల ఆహ్వానం మేరకు మంత్రి తలసాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, అధికారులు మంత్రిని శాలువా తో సత్కరించారు.గారు,ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ శేషు కుమారి, అమీర్ పేట డివిజన్ టి ఆర్ ఎస్ నాయకులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ క్రింద ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



జగిత్యాల, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి): ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పావని కంటి ఆసుపత్రిలో 37 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, మున్సిపల్ ఛైర్మెన్ భోగ శ్రావణిప్రవీణ్ పేసేంట్లకు కంటి అద్దాలు, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ ఎల్లారెడ్డి, ఏయంసి వైస్ చైర్మన్ అసిఫ్, జిల్లా కౌన్సిలర్ల పోరం అధ్యక్షులు పంబాల రాము, ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్, ఎప్.సి.యస్ అధ్యక్షులు గుమ్మల అంజయ్య, జిల్లా ఎంపీటీసీల పోరం నాగరాజు, రాయికల్ యూత్ అధ్యక్షుడు నాగరాజు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

## ది గ్రే మ్యాన్ లో ధనుష్ పాత్రపై విమర్శలు వర్షం!



కోలీవుడ్ సూపర్ స్టార్ గా దూసుకుపోతున్న ధనుష్ ఒక్కసారిగా హాలీవుడ్ ప్రాజెక్ట్ ది గ్రే మ్యాన్ కన్ఫమ్ అయ్యే సరికి నెట్టింట ఏ రేంజ్ లో ప్రమోట్ అయ్యాడో చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ దిగ్గజాలకే రాని అరుదైన ఛాన్స్ కోలీవుడ్ నటుడు అందుకున్నాడంటూ ఓ రేంజ్ లో ప్రచారం సాగింది. ది గ్రే మ్యాన్ లో హీరో కాకపోయినా విలన్ పాత్రతో మెప్పించే వైనంపై మీడియా కథనాలు అంతకంతకు హైప్ తీసుకొచ్చాయి. ఈ సినిమా తర్వాత ధనుష్ రేంజ్ మారిపోతుందని..హాలీవుడ్ లో బిజీ స్టార్ గా మారిపోతాడని ప్రచారం పీక్స్ లో జరిగింది. దానికి తోడు రిలీజ్ కి ముందు ఓ యాక్షన్ వీడియోని కూడా నెట్టిం రిలీజ్ చేసారు. దీంతో ధనుష్ నెగిటివ్ రోల్ అయినా నెక్స్ట్ లెవల్లో కనిపిస్తాడని అంచానలే ఏర్పడ్డాయి. కానీ అవన్నీ ఒక్కసారిగా గాలిలో నీటి బుడగలో పేలిపోయాయి. నెట్ ఫ్లిక్స్ లో రెండు రోజుల క్రితం రిలీజ్ అయిన ది గ్రే మ్యాన్ చూసిన భారతీయులు..కోలీవుడ్ అభిమానులు ధనుష్ పాత్ర విషయంలో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అసలు ఈ పాత్ర ఎందుకు అంగీకరించాడంటూ విమర్శలు ఎక్కుపెడుతున్నారు? అతను విల్ పాత్ర పోషించాడా? స్టంట్ మ్యాన్ పాత్ర పోషించాడా? అంటూ విమర్శల రూపంలో సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అవును ధనుష్ రోల్ కూడా అలాగే ఉంది. సినిమా మొత్తంలో ధనుష్ పాత్ర కేవలం 5 నిమిషాలే ఉంది. అదీ ఓ ఫైట్ సీన్ లో మాత్రమే కనిపిస్తాడు. మిగతా సినిమాలో ఎక్కడా ధనుష్ కనిపించడు. దీన్ని బట్టి ధనుష్ కనీసం పూర్తి స్థాయి క్యారెక్టర్ ఆర్టిస్ట్ కూడా కాదని తెలుస్తోంది. జూనియర్ ఆర్టిస్ట్ పాత్ర పోషించాడా? అని విమర్శలు వ్యక్తం అవుతన్నాయి. అయితే యాక్షన్ సన్నివేశంలో ఐదు నిమిషాలే చూపించినా ధనుష్ ఒకే అనిపించాడు. ఓ వైపు లేడీని..మరోవైపు హీరోతో ఫైట్ సీన్ ఆద్యంతం ఆకట్టుకుంది. అయితే ధనుష్ ఇంత చిన్న రోల్ పోషించడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పాత్ర కి కేవలం పారితోషికం ఎక్కువగా చెల్లించడంతోనే ఆఫర్ కాదనలేక కమిట్ అయ్యాడా? లేక హాలీవుడ్ లో ఉనికి కోసం చేసిన ప్రయత్నమా? అంటా నెటి జనులు కామెంట్లు పెడుతున్నారు. దయచేసి ఇలాంటి ప్రయోగాలు మళ్లీ భవిష్యత్ లో చేయొద్దంటూ కోరుతున్నారు. మరి ధనుష్ ఈ కామెంట్లపై ఎలా స్పందిస్తాడో చూడాలి.

## బన్నీ స్టైల్ కా బాప్ అనిపిస్తున్నాడే!



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. పుష్ప సక్సెస్ తో పాన్ ఇండియా స్టార్ గా అవతరించాడు. ఉత్తరాదిన తొలి సినిమాతోనే తన బ్రాండ్ ఏంటన్నది? చాటి చెప్పాడు. టార్గెట్ పాన్ ఇండియా మార్కెట్ అయినా ఒక్క హిందీ వసూళ్లే బన్నీ క్రేజ్ని అమాంతం పెంచేసాయి. పుష్ప - 2 తో ఆ క్రేజ్ రెట్టింపు అవ్వడం ఖాయం. ఇటీవలే ఇండియా టుడ్ కవర్ పేజీపై మెరిసాడు. ది సౌత్ స్వాగ్ టైటిల్ తో ఇండియా టుడే ప్రచురించిన ఆర్టికల్ బన్నీ స్థాయిని తెలియజేసింది. సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఫెర్టినిటీ పై.. పాన్ ఇండియన్ సినిమాల పై పబ్లిష్ అయిన ఆర్టికల్ ముఖ చిత్రంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని హైలైట్ చేసారు. అల్లు రామలింగయ్య మనవడిగా.. అల్లు అరవింద్ వారసుడిగా.. మెగా స్టార్ చిరంజీవి అల్లుడిగా.. ఫిల్మ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అల్లు అర్జున్.. ఆ తరువాత అంచలంచెలుగా పైకొచ్చి తనకంటూ ఓ బ్రాండ్ ని క్రియేట్ చేసుకున్నారు. స్టైలిష్ స్టార్ గా యూత్ను అట్రాక్ట్ చేస్తూనే.. ఐకాన్ స్టార్ గా.. పాన్ ఇండియన్ స్టార్ గా తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. బన్నీ అంటే ఇండియన్ మార్కెట్ లో ఓ వైబ్ ని తీసుకొచ్చారు. తాజాగా బన్నీ కొత్త ఫోటో ఒకటి నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ టీషర్ట్ లో .. బ్లాక్ బ్యాక్ గ్రౌండ్ లో క్లిక్ మనిపించిన ఓ స్టైలిష్ ఫోటో అభిమానుల్ని ఆకట్టుకుంటుంది. ఇందులో బన్నీ స్టైల్ కా బాప్ అనిపిస్తున్నాడు. హెయిర్ స్టైల్.. వే ఆఫ్ లుకింగ్ అన్ని బన్నీ కొత్తగా ప్రజెంట్ చేస్తున్నాయి. స్టైలింగ్ విషయంలో బన్నీ అప్ డేటెడ్ వెర్షన్ అనొచ్చు. ఎప్పటికప్పుడు న్యూ లుక్ లో కనిపించడానికి ఎంతో ఆసక్తి చూపిస్తాడు. ఆన్ ది స్క్రీన్ అయినా..ఆఫ్ ది స్క్రీన్ అయినా స్టైలిష్ స్టార్ తగ్గేదేలే. ఇక బన్నీని తాజా లుక్ లో చూసి అభిమానులు మురిసిపోతున్నారు. స్టైల్..స్వాగ్ లో అన్నయ్యని కొట్టేది ఎవరటూ? కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇలాంటి కామెంట్లకు నెట్టింట కొదవేలేదిప్పుడు.

## బ్లాక్ పాంథర్ కి మార్వెల్ ఘనమైన నివాళి!

వరల్డ్ వైడ్ మార్వెల్ మూవీస్ ఖ్యాతి గురించి చెప్పాల్సిన పనిలేదు. మార్వెల్ కామిక్ యూనివర్స్ లో తెరకెక్కిన అవెంజర్ సినిమాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. ఆ సిరీస్ అంటే ప్రత్యేకమైన క్రేజ్. మార్వెల్ నుంచి సినిమా రిలీజ్ అవుతుందంటేనే? అంచనాలు పీక్స్ లో ఉంటాయి. వరల్డ్ వైడ్ మార్కెట్ పై మార్వెల్ వేసిన బ్రాండ్ అది. అందుకే ప్రేక్షకాభిమానుల్లో అంత క్రేజ్. సూపర్ హీరో మూవీస్ లో రిలీజ్ అయిన బ్లాక్ పాంథర్ సంచలనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. వరల్డ్ వైడ్ రికార్డు వసూళ్లతో బాక్సాఫీస్ నే షేక్ చేసిన చిత్రమది. ఇందులో నటించిన నటీనటులకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. తాజాగా బ్లాక్ పాంథర్ కి సీక్వెల్ గా గా వాకాండా ఫారెవర్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ అంచనాలు అంతకంతకు పెంచేస్తోంది. ట్రైలర్ తోనే సినిమాపై ఓ ఊపును తీసుకొచ్చారు. హాలీవుడ్ బ్లాక్ బస్టర్లనే తలదన్నతుందన్న అంచనాలు అప్పుడే మొదలైపోయాయి. నవంబర్ 11న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ సంగతి పక్కనబెడితే..ఈ సినిమా ట్రైలర్ తో బ్లాక్ పాంథర్ లో నటించిన చాడ్ విక్ బోస్ మ్యాన్ కి ఘనమైన నివాళి దక్కింది. చాడ్ విక్ గతేడాది క్యాన్సర్ తో మృతి చెందారు. ఆయన్ని గుర్తు చేసకుంటూ..చాడ్ విక్ కి ఘన నివాళీగానే ఈ ట్రైలర్ ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. చాడ్ విక్ మొదటి భాగంలో బ్లాక్ పాంథర్ గా నటించిన సంగతి తెలిసిందే. ఆయన పాత్రకు ఎంతో గుర్తింపు దక్కింది. వరల్డ్ వైడ్ గా అభిమానులు ఏర్పడ్డారు. బ్లాక్ పాంథర్ అంత పెద్ద సక్సెస్ అయిందంటే చాడ్ విక్ పెర్ఫార్మెన్స్ కీలక పాత్ర పోషించదని చెప్పాలి. అందుకే ఇప్పుడాయనికి



నివాళులు అర్పిస్తూ ట్రైలర్ తో ముందుకొచ్చారు. యూ ట్యూబ్ లో ఈ ట్రైలర్ కి కి మంచి రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచింది. ఈ సందర్భంగా ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన ర్యాన్ కూగ్లర్ చాడ్ విక్ ని స్మరించుకుని కన్నీటి పర్యంతం అయ్యారు. హాలీవుడ్ పరిశ్రమలో చాడ్ విక్ ప్రభావం ఎప్పుడూ ఉంటుందన్నారు. ట్రైలర్ చూసి చాడ్ విక్ ఫ్యాన్స్ ఎమోషన్ కి గురవుతున్నారు.

## రవితేజ కోసం సోలోగా ఎదిగిన మరో హీరో




తెలుగు సినిమా పరిశ్రమలో చాలా చిన్న స్థాయి నుంచి ఇప్పుడు స్టార్ హీరోలుగా వెలుగొందిన వారి సంఖ్య మెల్లగా పెరుగుతుంది అని చెప్పాలి. ఇక అందరికంటే ఎక్కువగా చాలా కష్టపడి పైకి వచ్చిన హీరోలలో మాస్ మహారాజా రవితేజ ఒకరు. మొదట దర్శకుడు కావాలి అని ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మారి అనంతరం హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన మార్కెట్ను క్రియేట్ చేసుకున్నాడు. మాస్ మహారాజా రవితేజ ఒకానొక సమయంలో మళ్ళీ డౌన్ అయినప్పటికీ కూడా క్రాక్ సినిమాతో ఊహించని విధంగా ఫామ్ లోకి వచ్చేసాడు. ఇక ప్రస్తుతం అతని నుంచి వస్తున్న రామారావు ఆన్ డ్యూటీ సినిమాపై ఓ వర్గం ప్రేక్షకుల్లో అంచనాలు పాజిటివ్ గానే ఉన్నాయి. ఈ సినిమాను జూలై 29న విడుదల చేయబోతున్నారు. అయితే ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను భారీ స్థాయిలో నిర్వహించాలి అని చిత్ర యూనిట్ డిసైడ్ అయింది. ఇక ముందుగానే పక్క ప్రణాళికతో కొంత హైప్ కూడా క్రియేట్ చేశారు. ఫాన్స్ ఎవరు వచ్చినా కూడా తెల్లని చొక్కాలోనే రావాలి అని ఒక రూల్ కూడా పెట్టారు. దీంతో ఈ వేడుక స్పెషల్ అట్రాక్షన్ గా నిలవబోతోంది. జూలై 24న ఆదివారం రోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కాబోయే ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఎవరు వస్తున్నారు అనే విషయంలో మొదట అనేక రకాల రూమర్స్ వచ్చాయి. ఇక రవితేజ కోసం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సోలోగా ఎదిగిన హీరో రాబోతున్నట్లుగా అఫీషియల్ గా ప్రకటన ఇచ్చారు. అతను మరెవరో కాదు నేచురల్ స్టార్ నాని అని ప్రత్యేకంగా పోస్టర్ కూడా విడుదల చేశారు. దీంతో ఈ వేడుకకు మరింత హైప్ పెరిగింది. ఈ ఇద్దరు హీరోలు కూడా సినిమా ఇండస్ట్రీలో చాలా కష్టపడి పైకి వచ్చిన వారే. మరి నాని రామారావు వేదికపై ఏ విధంగా మాట్లాడతాడో చూడాలి.

## అనసూయ ఇందుకే 'దర్జా' గా సైడ్ అయ్యిందా!



జబర్దస్త్ యాంకర్ అనసూయ వెండి తెర మీద బిజీ అయ్యింది. షో లు తగ్గించి సినిమాలు ఎక్కువ చేస్తున్న అనసూయ తాజాగా దర్జా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అనసూయ హీరోయిన్ గా నటించే సాహసం ఎప్పుడు చేయడం లేదు. ఈ సినిమాలో కూడా హీరోయిన్ గా కాకుండా లీడ్ రోల్ లో... పైగా నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో ఈవెం దర్జాగా కనిపించే ప్రయత్నం చేసింది. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన దర్జా సినిమా బాక్సాఫీస్ బొక్క బోర్లా పడిందనే చెప్పాలి. మినిమం ఓపెనింగ్స్ కూడా దర్జా దక్కించుకోలేక పోయింది. శని ఆదివారాల్లో కూడా పరిస్థితి అలాగే ఉంది. సోమవారం కు ఈ సినిమా థియేటర్లలో ఉంటుందో లేదో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దర్జా సినిమా ను ఏ ఎలిమెంట్ ను చూసి ఈ అమ్మడు ఓకే చెప్పిందో అర్థం కాలేదు. హీరోయిన్ గా ఆఫర్లు వస్తున్నప్పుడు వాటిని కాదని విలన్ వేషాలు వేయడం ఏంటో ఆమెకే తెలియాలి. పుష్ప సినిమా లో జోడీ అంటూ దర్జా ను ప్రమోట్ చేసేందుకు ప్రయత్నాలు చేశారు. కాని జనాలు దర్జా ను పట్టించుకున్న దాఖలాలు లేవు. సునీల్ ఉన్నా కూడా ఫలితం మాత్రం మారలేదు. అనసూయ ను ఒక పవర్ ఫుల్ లేడీ విలన్ గా చూపించే ప్రయత్నం ను దర్శకుడు సలీం చేశాడు. ఆ విషయంలో కాస్త సఫలం అయ్యాడు. కాని ఇతర అన్ని విషయాల్లో కూడా బొక్క బోర్లా పడ్డాడనే చెప్పాలి. కథ మరియు కథనంతో పాటు ప్రతి టెక్నికల్ ఎలిమెంట్.. సినిమా లోని మెయిన్ లీడ్ కాకుండా ఇతర పాత్రలు అన్నీ కూడా వీక్ గానే ఉన్నాయి. సినిమా ఫలితం ముందే అనసూయ కు తెలిసి ఉంటుంది. అందుకే ఆమె ప్రమోషన్ కు మెల్లగా సైడ్ అయ్యిందేమో అంటున్నారు. అనసూయ ఒక వేళ ప్రమోషన్ లో కనిపించి ఉంటే ఫలితం కాస్త అయినా వేరుగా ఉండేది అనేది కొందరి అభిప్రాయం. దర్జా సినిమా ఫలితం విషయంలో అనసూయ మరియు సునీల్ లు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి. ఇక నుండైనా వారు ఇలాంటి సినిమాలకు కథలకు దూరంగా ఉంటే మంచిదని అభిమానుల సలహా.


PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989